# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 10 మే 2024 | పేజీలు : 15


## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు కృషి

**-దోచుకున్నది దాచుకునేందుకే పార్టీలు మారుతున్న నాయకులు -ఎమ్మెల్యే కాలె యాదయ్య**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 09) : బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు అండగా నిలబడి ఆయన గెలుపుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌ను వీడిన నాయకులు అక్రమంగా భూదందాలు చేసి వాటిని కాపాడుకునేందుకే అధికార పార్టీలోకి వెళ్తున్నారని తెలిపారు. మిగతా 2లో

## రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్

**-కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు -కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అసాధ్యం -ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 09) : బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను మారుస్తాదని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం చేవెళ్ల బీజేపీ కార్యాలయంలో విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుతున్న మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటిలను అమలు చేయడానికి ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని, గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో చిప్ప పెట్టి వెళ్లాడని ఎద్దేవా చేశారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆసాధ్యమన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమికి ప్రధాని అభ్యర్థి లేరని, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, కేంద్ర మంత్రి, బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీకి భయపడి వాయనాడ్‌కు పారిపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లపై దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. రిజర్వేషన్లు అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ అని, 1961 జవహర్‌లాల్ నెహ్రూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై వ్యతిరేకంగా రిపోర్టు రాశారని, రాజీవ్‌గాంధీ ఓబీసీకి వ్యతిరేకంగా రిపోర్టు రాశారన్నారు. అంబేద్కర్‌ను గౌరవించి భారతరత్న ఇచ్చింది బీజేపీ అని, అంబేద్కర్‌ను ఓడించింది కాంగ్రెస్ పార్టీ అని ఈసందర్భంగా గుర్తు చేశారు. మిగతా 2లో

## కబ్జాకోర్ చేతుల్లో... పెద్ద చెరువు..

- మట్టి పూడ్చి.. పెద్ద చెరువు మటుమాయం..
- పెద్ద చెరువులో చొరబడిన చెరబాటుదారులు
- రక్షకులే పెద్ద చెరువు భక్షకులు చెరువులను చెరపడుతున్నారు
- ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయ లోపమే పెద్ద చెరువుకు శాపం..



రాత్రికి రాత్రే చెరువులో మట్టి నింపిన దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 09): పీర్జాదిగూడ పెద్ద చెరువులో మళ్ళీ చొరబాటుదారులు చెరువును చెరబడుతూ మట్టి పూడ్చి మటుమాయం చేయడానికి కబ్జాదారులు పాదం మోపారు. ఇదే అదునుగా అధికారులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉండడంతో కబ్జాదారులు అందినకాడికి తెగనమ్ముకోవాలనే తెగింపుతో విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని పలువురు స్థానిక ప్రజలు అందోళన చెందుతున్నారు. మిగతా 3లో

## దేశ గౌరవం పెంచిన మోడీ...

- అవినీతి అంటేనే కాంగ్రెస్ పార్టీ..
- మోడీతోనే భారత్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు
- రెండు లక్షల మెజారిటీతో గెలుస్తున్నాం..
- చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (మే 09): ప్రపంచ స్థాయిలో భారత్ గౌరవం మరింత పెరగాలంటే ప్రధానిగా మోదీ మళ్లీ గెలవాలని చేవెళ్ల బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి పట్టణంలోని కొప్పుల శారద గార్డెన్ లో బిజెపి ఎస్టి మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తప్పుడు ప్రచారాలతో ఎప్పటికీ విజయం సాధించలేరని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచారని ఆయన గుర్తుచేశారు. గత పదేళ్లతో పోలిస్తే,ప్రధాని నరేంద్ర మోదీ కేవలం రెండేళ్లలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మిగతా 3లో

## కాంగ్రెస్ వచ్చింది-కరువు తెచ్చింది...

- బిజెపి నేతలు ఇచ్చిన అక్షింతలు నెత్తిమీద వేసుకొని కారు గుర్తుకు ఓటేయండి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి
- బిసి బిడ్డనైనా నాకు ఒక అవకాశం ఇవ్వండి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 09): కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందని, బిజెపి నాయకులు ఇచ్చిన అక్షితలు నెత్తిమీద వేసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండ బాలకృష్ణ రెడ్డి గార్డెన్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ శాసనమండలి అధ్యక్షుడు స్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... మిగతా 3లో

# అసలు కొండాను ఢీకొనేందుకు 10మంది నకిలీ కొండాలు

-రూ.9వేల కోట్లు తెలంగాణకు ఇచ్చిన మోడీ -కాంగ్రెస్ పార్టీ గాడిద గుడ్డు గ్యారంటిలు

-మోడీ అంటే దేశానికి నమ్మకం -బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 09) : అసలు కొండా ఢీకొడానికి 10 మంది నకిలీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలను సృష్టించి పోటీలో నిలిపారని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం రాత్రి బీజేపీ రోడ్డు షో నిర్వహించారు. ఈకార్యక్రమానికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మరోసారి మోడీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి చిప్పా ఉంచి వెళ్లారని, చేతిలో ఉన్న చిప్పాతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమాభివృద్ధి పనులు అమలు చేయలేదని, మోడీ దయాతోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, రాష్ట్రానికి 90వేల కోట్లు ఇచ్చారని, అయిన మోడీ ఏం ఇచ్చారని అనడం సరికాదన్నారు. మోడీ ఇచ్చిన నిధులతోనే తెలంగాణ రాష్ట్రంలో పథకాలు అమలవుతున్నాయన్నారు. 5కిలోల బియ్యం, రైతులకు మద్దతు ధర, రోడ్లు, యూరియా, స్మశానవాటికలు నిర్మించిన ఘనత మోడీదే అన్నారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి మంజూరు చేసిన ఘనత బీజేపీదేనని, ఇప్పటికి భూసేకరణ చేయలేదని విమర్శించారు. గత కాంగ్రెస్ హయంలో ఉపాధి హామీకి రూ.150ఇస్తే రూ.70కమిషన్ వెళ్లేవని కూలీలకు వచ్చేది రూ.80 అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఉపాధి హామీ డబ్బులు రూ.300 నేరుగా బ్యాంక్‌లో వేస్తుందన్నారు. 500ఏళ్ల చరిత్ర ఉన్న రామమందిరాన్ని మోడీ కట్టి చూపించారన్నారు. ప్రతి ఇంటికి అక్షింతలు అందించి రాముని దీవెనలు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే 5,6 గాడిద గుడ్డు గ్యారంటిలన్నారు. తనను ఓడించేందుకు పది మంది నకిలీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలను సృష్టించేందుకు రంజిత్‌రెడ్డి కుట్రలు పన్నారన్నారు. ఎన్ని కుట్రలు పన్నిన చేవెళ్ల గడ్డపై గెలిచేది బీజేపే అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, జిల్లా కార్యదర్శి గుండాన్నగారి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు ప్రకాష్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, వైభవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 9): పదవతరగతి పూర్తి చేసుకొన్న విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సంలో అడ్మిషన్ పొందుటకు మే 9వ తేది నుండి మే 31వ తేది వరకు మహేశ్వరం మోడల్ స్కూల్లో అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి .ధనుంజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎంపీసీలో 40 సీట్లు,బైపిసిలో 40సీట్లు,సీఈసీలో 40సీట్లు , ఎమ్ఈసిలో 40సీట్ల చొప్పున మొత్తం 160సీట్లు అందుబాటులో ఉన్నాయి.పదవతరగతిలో పొందిన జీపీఏ మార్కుల ఆధారంగా కోరుకున్న కోర్సులో ప్రవేశం లభిస్తుంది.ఆసక్తి గల విధ్యార్థులు పదవతరగతి పాసైన ఆన్లైన్ మెమో,ఆధార్ కార్డు, రెండు ఫోటోలతో మహేశ్వరం మోడల్ స్కూలుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మెరిట్ ప్రాతిపదికన ప్రవేశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.వివరాలకై 9849746567 మరియు 9603150011 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

★ మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రత్యేకతలు

1. 4ఎకరాల విస్తీర్ణంలో అత్యున్నత మౌలిక వసతులతో విశాలమైన తరగతి గదులు మరియు ప్రహరీగోడతో వున్న పక్కా స్కూల్ భవనం. 2. ఆహ్లాదకరమైన పచ్చిక బయల్లతో కూడిన పాఠశాల ప్రాంగణం మరియు పచ్చని చెట్లతో కూడిన పరిసరాలు. 3. ఇంగ్లీష్ మీడియంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా భోధన. 4. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ మరియు యూనిఫాం సౌకర్యం. 5. మెరిట్ ప్రాతిపదికన మరియు దూర ప్రాంతం నుండి వచ్చే బాలికలకు స్కూల్ ప్రాంగణంలోనే హాస్టల్ వసతి. 6 .సబ్జెక్టుల వారీగా విశాలమైన ల్యాబ్స్ సౌకర్యం. 7. అధునాతనమైన కంప్యూటర్లు,ప్రాజెక్టర్ల సహాయంతో హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో డిజిటల్ తరగతుల నిర్వహణ. 8.టూరిజం-హోటల్ మేనేజ్మెంట్,రిటైల్ మేనేజ్మెంట్ ట్రేడులలో వృత్తి విద్యాకోర్సులు చదువుకొనే సౌకర్యం.9 ఆర్వో ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరువిశాలమైన లైబ్రరీ సౌకర్యం.10 . సీసీ కెమెరాల పర్యవేక్షణలో తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం.11.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచిగా చదువుకొనే విధంగా పర్యవేక్షణ ఆసక్తి గల విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ.

## రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్



**మొదటిపేజీ తరువాయి...** బీజేపీ మతపరంగా ఎవరిని విడదీయలేదన్నారు. ఏబీసీడీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందని, మోడీ అంటే గ్యారంటి అని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. బీజేపీ రిజర్వేషన్ల జోలికి పోదని, ఏబీసీడీ వర్గీకరణ చేయడానికి బీజేపీ కృషి చేస్తుందన్నారు. 3లక్షల మోజార్టీతో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుస్తారని దీమా వ్యక్తం చేశారు. అనంతరం దామరిగిద్ద గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఈ సమావేశంలో ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహ్మా, పరమేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## దేశంలో మోడీ- చేవేళ్లలో కేవీఆర్‌దే విజయం

★బీజేపీలో చేరిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు

★మహేశ్వరంలో మేజార్టీ ఓట్లు కమలం వైపే శ్రీరాములు



కందుకూరు, మేజర్ న్యూస్ ( మే 09): దేశంలో మోడీ, చేవెళ్లలో కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. కందుకూరు మండలం ఆకులమైలారం, మాలగూడ గ్రామం నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పలువురు బీజేపీలో చేరారు. బీజేపీ నాయకులు, ఎంపీటీసీ పద్మ పాండు, అచ్చెన సురేష్, కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో కాషాయ కండువాలు కప్పుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి అందెల శ్రీరాములు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... చేవేళ్ల పార్లమెంట్ సహ దేశంలో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్ భద్రంగా ఉండాలంటే మళ్లీ ప్రధాని నరేంద్రమోడీజీతోనే సాధ్యమన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో యువతీయువకులు పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని కోరారు. చేవేళ్లలో కేవీఆర్ ను భారీ మేజార్టీతో గెలిపించేందుకు మరో రెండురోజులు కష్టపడాలని బీజేపీ శ్రేణులకు అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, సత్యం సహా కొత్తగా పార్టీలో చేరిన బోద నరసింహ, రవి గుర్రం, జంగయ్య, శ్రీశైలం, యాదగిరి, రాజు, అశోక్, రమేశ్,కృష్ణ, నరేష్, నగేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## గడ్డమీదతాండలో ముమ్మరంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 09): కడ్తాల్ మండలం గడ్డమీదితాండలో గురువారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా తాండలోని గడప గడపకు తిరిగి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో చేత గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని హీరాసింగ్‌నాయక్ , జవహర్‌లాల్ నాయక్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండునాయక్, తులసీరాంనాయక్, రాము, పంతునాయక్ , బన్సీ, రవి, గోపినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు కృషి

**మొదటిపేజీ తరువాయి...**దోచుకున్నది దాచుకునేందుకే పార్టీలు మారుతున్నారే తప్పా పార్టీపై అభిమానంతో కాదని అన్నారు. బీఆర్ఎస్ నికార్సైన కార్యకర్తలు ఉన్నారని, ఓడిన, గెలిచిన బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటామన్నారు. బీజేపీతో లోపాయికారి ఓప్పందం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం సిగ్గు చేటాన్నారు. ఓటమి భయంతో ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భారీ మోజార్టితో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇవ్వాలి.. చప్పిడి సంతోష్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 09): మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్మాస్గూడ ఐదో డివిజన్లో ఎదుళ్ల ప్రతాపరెడ్డి తిరుమల్ రెడ్డి వినోద్ నాయక్ ఆధ్వర్యంలో లోకసభ ఎన్నికల్లో భాగంగా గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి భారీ అత్యధిక మెజారిటీ ఇవ్వాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తో పాటు చప్పిడి సంతోష్ రెడ్డి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి నరసింహ, వెంకటేష్ గౌడ్, నరసింహ కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి ఎస్సీ మోర్చ అధ్యక్షునిగా గుండె నాగార్జున బాబు ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 09):

బడంగ్పేట్ కార్పొరేషన్ ఎస్సీ మోర్చ అధ్యక్షునిగా ఎన్నుకొని అదేవిధంగా జిల్లా ఎస్సీ మోర్చ కార్యదర్శిగా గుండె నాగర్జున బాబు పదవి బాధ్యతలు స్వీకరించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ గతంలో ఉన్న ఎస్సీ మోర్చ అధ్యక్షుడిగా రెండోసారి కూడా అవకాశం పొంది రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సహాయ సహకారాలతో అదేవిధంగా జిల్లా ఎస్సీ మోర్చ కార్యదర్శిగా గుండె నాగార్జున బాబు ఎన్నికయ్యారు. అనంతరం నాగర్జున బాబు మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి రెండుసార్లు కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఇప్పుడు జిల్లా ఎస్సీ మోర్స కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలోపేతనానికి ఎల్లవేళల కృషి చేస్తానని నా యొక్క పదవికి వన్నె తెచ్చేలా నా వంతు కృషి చేసి పార్టీ మరింత బలోపేతం చేస్తానని తెలియజేశారు.

# కాంగ్రెస్ వచ్చింది-కరువు తెచ్చింది



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ సాధించడం కోసం కేసీఆర్ ప్రాణాన్ని పణంగా పెట్టారన్నారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ప్రతి ఊరికి కాసాని జ్ఞానేశ్వర్ సుపరిచితమేనని, పేదవారికి,కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడం కాసాని నైజం అన్నారు. కెసిఆర్ ఆడబిడ్డల మహిళల నీటి కష్టాలు తీర్చేందుకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించారన్నారు. పది సంవత్సరాలుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని గాడిలో పెడితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 5 నెలల్లో రాష్ట్రాన్ని గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కరువును తెచ్చిదని, ఉచిత కరెంటు, 500 కు గ్యాస్ సిలిండర్ అంటూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులను ఇంటికి పంపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మహిళలకు ఫ్రీ బస్సు పథకం పెట్టి, మహిళలకు గౌరవాన్ని తగ్గించిందని, మహిళలు కనిపిస్తే బస్సు ఆపడం లేదని అన్నారు.కేసీఆర్ చెప్పేదాకా రైతులకు సాగు నీరు అందించని కాంగ్రెస్ ఎం పరిపాలన చేస్తుందని చురకలంటించారు. కొత్తగా పెళ్లిళ్లు అయితే..లక్ష రూపాయలు తులం బంగారం ఎక్కడని ఓట్లడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిచాలని అన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వికారాబాద్ జిల్లాను ఇస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన జిల్లాను ఎత్తివేసే ఆలోచనలో కాంగ్రెస్ ఉందన్నారు.దాని కోసం మరో ఉద్యమం చేస్తామని అన్నారు. బిజెపి నాయకులు మోదీ రామాలయం అక్షింతల పేరుతో ఓట్లు అడుగుతున్నారని



అక్షింతలు నెత్తి మీద వేసుకొని కారు గుర్తుకు ఓటెయ్యాలని మాజీ మంత్రి సూచించారు.కేసీఆర్ యాదగిరి గుట్టను కట్టిన గొప్ప భక్తుడు అని అన్నారు.బీజేపీ పాలమూరు రంగారెడ్డికి ఎందుకు జాతీయ హోదా కల్పించలేదో, కాంగ్రెస్ దానిని పట్టించుకోవడం లేదో తెలియజేయాలని అన్నారు.కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని అన్నారు.చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ....

ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తరుణ్ గెలిపిస్తే చేవెళ్లపార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉండి ప్రజలకు ఎంతో సేవ చేశానని, ఇకముందు కూడా సేవ చేసేందుకు ప్రజలు అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి నాయకులకు బుద్ధి చెప్పాలని, కారుకు ఓటు వేయాలని కోరారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రజలలో ఇంకా ఉన్నాయని, కార్ కు ఓటు వేసి కేసిఆర్ రుణం తీర్చుకోవాలని, ఈవీయంలో ఒకటవ సంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, వికారాబాద్ బిఆర్ఎస్ అధ్యక్షులు మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈసారి బీసీ బిడ్డకు అవకాశం కల్పించారని, అణగారిన వర్గాలు అందరూ కాసాని కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కామాల్ రెడ్డి, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ కామాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, అనంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# దేశ గౌరవం పెంచిన మోదీ...

**మొదటిపేజీ తరువాయి...**



ప్రపంచానికి ఒక నాయకుడిగా, దేశానికి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మోడీపై, బిజెపి ప్రభుత్వంపై బురద జల్లితే కాంగ్రెస్ గెలవలేదన్నారు. బిజెపికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టేనని పేర్కొన్నారు. అందరూ తప్పకుండా రెండవ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేయాలని కొండా వేడుకున్నారు. చేవెళ్లలో రెండవ సారి రెండు లక్షల మెజారిటీతో గెలవబోతున్నామని కొండా ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అవినీతి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఆరోపించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను, నరేంద్ర మోదీని ఆశీర్వదించాలని కోరుతున్న"అని అన్నారు. ఈ సమావేశంలో పరిగి ఎస్టీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి బిజెపిలో ముసలం...!

- అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికే పెత్తనం
- పరిగి బిజెపిలో కష్టపడి పనిచేసిన బిసిలకు గౌరవం ఏది..?
- అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన బిసి నేత, నాయకులు కార్యకర్తలను పక్కన పెడుతున్న ఓ వర్గం
- బిజెపికి నష్టమే అంటున్న బిసి నాయకులు,కార్యకర్తలు



పార్టీ ప్రచారానికి దూరంగా ఉన్న మారుతి కిరణ్ బూనేటి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మే09): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో బిజెపి పార్టీలో బిసి వర్గాన్ని అణచివేయాలనే ధోరణి లోక్ సభ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీకి నష్టమే అని పరిగి అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి బిసి సామాజిక వర్గం నాయకులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే గత 40 సంవత్సరాలుగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు తనవంతు ఎంతో కృషి చేశారు.గత రెండు మూడేళ్ళ నుంచి బిసి సామాజిక వర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ భూనేటి కూడా గ్రామీణ ప్రాంతాలలో యువతను చైతన్య పరిచి బిజెపి వైపు చూసేలా పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గతంలో కంటే రెట్టింపు సంఖ్యలో ఓట్లు తెచ్చుకోవడం జరిగింది.అదే సమయంలో పరిగి బిజెపి టికెట్ ఇప్పించేందుకు చివరి వరకు ప్రయత్నించిన రాష్ట్ర నాయకుడి వర్గం నాయకులు,వారి అనుచరులు వేరే పార్టీలకు అనుకూలంగా లోపాయికారీగా వ్యవహరించడం జరిగింది.ఇప్పుడు అదే వర్గం నాయకులకు వారికి అనుకూలంగా పని చేసిన నాయకులకే మండల స్థాయిలో పదవులను ఇవ్వడం జరిగింది. లోక్ సభ ఎన్నికల సమావేశాలకు, ప్రచారంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన బిసి నేత మారుతి కిరణ్ భూనేటి, నాయకులు కార్యకర్తలకు కనీసం సమాచారం ఇవ్వకుండా అణిచి వేసే ధోరణితో వ్యవహరిస్తున్నారు. పరిగిలో బిజెపి బలోపేతానికి కృషి చేసిన బిసి నాయకుడిని దూరం పెట్టడంతో గత కొన్ని రోజులుగా వాట్సాప్ ఫేస్ బుక్ సామాజిక మాధ్యమాల్లో బిసి సామాజిక వర్గం నేతలు, కార్యకర్తలు అసంతృప్తితో బిజెపి పార్టీకి రాజీనామా చేసే యోచనలో పోస్ట్ లు పెడుతున్నారు.ఆ వర్గం నేతలు, కార్యకర్తల పెద్ద సంఖ్యలో ఓట్లు చీలితే బిజెపికి అసెంబ్లీ ఎన్నికల సమయంలో వచ్చిన ఓట్లు రావడం కూడా కష్టమేనని పలువురు పేర్కొంటున్నారు.

# కబ్జాకోర్ చేతుల్లో... పెద్ద చెరువు..



**మొదటిపేజీ తరువాయి...**

సహజ నీటి వనరుల ఆక్రమణలతోనే గత కొన్నాళ్ళ క్రితమే పీర్జాదిగూడ లో వానల వరద బీభత్సాన్ని ప్రత్యక్షంగా అనుభవించిన ప్రజలు చెరువుల సమీపంలో నివసిస్తున్న ప్రజలు భయానక స్థితిలో బిక్కుబిక్కుమంటూ కాలం గడిపిన దుర్భర క్షణాలను నేటికీ మరచిపోలేమని ఆందోళన చెందుతున్నారు.అధికారుల ఉదాసీనత, కొందరు ప్రజాప్రతినిధులు, నాయకుల స్వార్థం వెరసి చెరువు రోజుకింత కుచించుకుపోతోందని ఇప్పటికైనా కాపాడాల్సిన వారే కళ్లు మూసుకుంటే ఇటువంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతూనే ఉంటాయయని స్థానికులు మండిపడుతున్నారు.అధికారులు ఎన్నికల హడావిడిలో ఉండగా.. కబ్జాదారులు చెరువు పూడ్చే పనుల్లో నిమగ్నమయ్యారు. తాజాగా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ పెద్ద చెరువుకు ఇదే దుస్థితి దాపురించింది. హైదరాబాద్ మహా నగర శివార్లలోని భూముల ధరలు నింగినంటుతూ ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుండడంతో ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు, శిఖం భూములు కబ్జాదారుల చేతుల్లో చిక్కుకుని హారతి కర్పూరంలా ఆవిరవుతున్నాయి. గత కొన్ని నెలల క్రితం ఇదే పెద్ద చెరువు శిఖం భూముల కబ్జాలకు పాల్పడుతుండగా పత్రికల్లో వార్తలు ప్రచురితమవడంతో అధికారులు తూ తూ మంత్రంగా చర్యలు చేపట్టి అటు తరువాత ఎటువంటి చర్యలు లేకపోవడంతో మళ్ళీ కబ్జాదారులు బరి తెగిస్తున్నారు. ఏ మాత్రం జంకకుండా చెరువును చెరబట్టేందుకు. విజృంభిస్తుండడం గమనార్హం. భూబకాసురులు రాత్రి సమయాల్లో మట్టి పోయిస్తూ అడ్డగోలుగా కబ్జా చేస్తూ దర్జాగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని స్థాని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యధేచ్ఛగా చెరువు శిఖం భూమిని, చెరువు భూమిని అమ్ముకుంటున్నా ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. విలేజ్ నక్షా ప్రకారం పెద్ద చెరువు విస్తీర్ణం సుమారు



రాత్రికి రాత్రే చెరువులో మట్టి నింపిన దృశ్యం

34.11 ఎకరాలుగా ఉంది అయితే ఈ విస్తీర్ణంలో ఇప్పటికే సగభాగం మేర కబ్జాలపాలయ్యిందని స్థానికులు పలువురు తీవ్రంగా మండిపడుతూ అధికారులు, పాలకుల తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. నగరం విస్తరిస్తూ నానాటికీ జనావాసాలు పెరిగిపోతుండడంతో చెరువు కూడా అదే స్థాయిలో తన ప్రాభవాన్ని కోల్పోయి కుచించుకుపోవడం గమనార్హం. ఈ చెరువు సుందరీకణకు గత ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ రూ.15 కోట్ల వరకు నిధులు వెచ్చించి పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చి సుందరంగా తీర్చదిద్దింది. దీంతో పాటు పటిష్టమైన రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేసి మినీ ట్యాంక్ బండ్ శోభను తలపించింది. పెద్ద ఎత్తున నిధులతో చెరువు సుందరీకరణను స్థానికులు స్వాగతిస్తూనే కబ్జాలను మాత్రం నియంత్రించలేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఎఫ్ టి ఎల్ హద్దులు నిర్ధారించినా వాటిని ఖాతరు చేయకుండా చెరువులో సైతం మట్టి పోసి కప్పివేయడం ఆ తరువాత ఇండ్ల నిర్మాణం చేపట్టడం తంతుగా మారినా అధికారులు అడపాదడపా తూతూమంత్రంగా చర్యలు తీసుకున్నట్లు చేయడం ఆ తరువాత అక్కడ కన్నెత్తి చూడకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చెరువులను, ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇదే విషయమై సంబందిత ఇరిగేషన్ శాఖ అధికారిని వివరణ కోరగా చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో మట్టి పోసి పూడ్చి వేసి కబ్జాలకు పాల్పడుతున్నది నిజమేనని అంగీకరించారు. అయితే ఈ విషయమై ఇప్పటికే ఫిర్యాదులు చేశామని, మున్సిపల్ అధికారులు తమకు అంతగా సహకరించడం లేదని కుండబద్దలు కొట్టారు. ఇప్పటికైనా చెరువుల ఆక్రమణలపై సంబందిత ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన కఠిన చర్యలు చేపట్టాలని పీర్జాదిగూడ నగర ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి

## శోకసముద్రంలో ఎంకేపల్లి గ్రామస్తులు

కోట్ పల్లి మేజర్ న్యూస్ మే 09:
విద్యుత్ షాక్ తగిలి యువ కుడు మృతి చెందిన సంఘటన కోటిపల్లి మండలం ఎన్కెపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన సాయి తేజ (ప్రభాకర్ రెడ్డి) (28), తన పొలం వద్ద ఉన్న కొబ్బరి చెట్లకు నీళ్లు పట్టేందుకు ఇంట్లో చెప్పి వెళ్లిన సాయి తేజ కొబ్బరి చెట్లకు నీళ్లు పెట్టసగాడు. పొలం చుట్టూరా ఉన్న ఇనుప కంచకు ప్రమాదవశత్తు విద్యుత్ వైరు అప్పటికే తగిలి ఉండడాన్ని గమనించలేక విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయి ఉన్నాడు. ఇంట్లో చెప్పి వెళ్లిన సాయి తేజ తిరిగి ఎంత మాత్రం రాకపోయేసరికి ఫోన్ చేశారు అయినా స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా అప్పటికే విద్యుత్ షాక్కు గురై కింద పడిపోయి ఉన్నా సాయి తేజను చూసి బోరును విలపించారు. అనంతరం ఇరుగుపొరుగువారు వచ్చి వెంటనే వికారాబాద్ ఇషా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స అందించే క్రమంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అందరితో కలుపుగోలుగా ఉండే సాయి తేజ ఇక లేడని తెలుసుకున్న గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.



విద్యుత్ షాకు గురై మృతి చెందిన సాయి తేజ (ప్రభాకర్ రెడ్డి) ఫైల్ ఫోటో

# మోదీ, కెవిఆర్‌కే చేవెళ్ల ప్రజల ఆశీర్వాదం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి చేవెళ్ల ప్రజల సంపూర్ణ ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి కుమారుడు కొండా విశ్వజిత్ రెడ్డి. గురువారం ఆయన వికారాబాద్ లో భారతీయ జనతా పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ఎక్కడ చూసినా బిజెపి ప్రభంజనం కనిపిస్తోందని అన్నారు. చేవెళ్ల ప్రజలు అంతా భారతీయ జనతా పార్టీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు రెండు లక్షల ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించబోతున్నారని విశ్వజిత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మచ్చ లేని నాయకుడైన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంత సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని అలాంటి నాయకుడైతేనే ప్రజల కష్టాలన్నీ తీరుస్తాడని విశ్వజిత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు చేవెళ్లలో ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ప్రచారంలో విశ్వజిత్ రెడ్డి వెంట బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు , బలహీనవర్గాల సంక్షేమం

## మామిడిపల్లిలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 09): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు, కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు దక్కి వారి జీవితాల్లో వెలుగులు నిండాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పకడ్భందీ చర్యలు చేపట్టి ప్రజాపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. నందిగామ మండలం మామడిపల్లిలో గురువారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి సతీమణి అశ్లేషారెడ్డితో పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య భీమా అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కట్టిన ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయి తప్ప పదేండ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలకు ఒక్క ఇల్లు కూడ మంజూరుచేయలేదని



విమర్శించారు. అలాగే మహిళలకు ఎన్నికల కోడ్ ముగియగానే రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీ చంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్‌ఎస్ పరిపాలనలో నూతన దంపతులకు ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఎలక్షన్ కోడ్ ముగియగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన దంపతులు అందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రైతు సంక్షేమం కొరకు ఈ యేడాది ఆగస్టు 15వ లోపు అర్హులైన ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని, ఇందుకు ముఖ్యమంత్రి స్వయంగా యాదగిరి లక్ష్మినర్సింహ్మాస్వామిపై ఒట్టుపెట్టి ప్రకటించడం జరిగిందని వివరించారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 50 వేల పైచిలుకు మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ జడ్‌పిటిసి తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింహ్మాయాదవ్, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ,, ఎంపిటిసిలు కుమారస్వామిగౌడ్, చంద్రపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రజనీతా వీరేందర్‌గౌడ్, తులసి రాం నాయక్, మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అవినీతి,అభద్రత గల పార్టీలను ఓడించాలి : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 09): అవినీతి, అభద్రత గల బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ధన్నారం గ్రామంలో మిడుదల శేఖర్‌రెడ్డి ఆధ్వర్వంలో ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ....ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన ఆరు గ్యారంటీలే కాకుండా ఇవ్వని హామీలను అమలు చేస్తామన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు ఇచ్చే కార్యక్రమాన్ని భద్రాచలం లో ప్రారంభం చేశారన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందని అంటు చెప్పడం సరికాదని, గత వర్షాకాంలో 56 శాతం తక్కువ వర్షపాతం నమోదు అయిందని, దానితో తెలంగాణ రిజర్వాయర్‌లలో నీళ్ల అడుగంటాయని అందరికి తెలిసిన విషయమే అని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఫోన్ ట్యాపింగ్ అశం, కాళేశ్వరంపై జరుగుతున్న విచారణ పక్కదోవ పట్టించడానికే లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని ప్రచారాలు చేసిన తెలంగాణలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని, చేవేళ్లలో రంజిత్‌రెడ్డి గెలవడం,కేంద్రంలో ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, అనేగౌని పాండుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ మంద నర్సింహ, గ్రామ అధ్యక్షుడు నీలం యాదగిరి, దీపక్,దండు ధన్‌రాజ్, ఎదిరే రాములు,రవి, పర్వతాలు, దండు కృష్ణ, పిట్టల పర్వతాలు, యాదయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దు

## మహేశ్వరంలో జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం





మహేశ్వరం,జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 09):చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కు గూడలో నిర్వహించిన రోడ్ షోలో ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డబ్బు, మద్యాన్ని వెదజల్లి ఓటర్లను తన వైపు తిప్పుకోవాలని కుట్ర చేస్తున్నారన్నారు. తనపై గెలిచే సత్తా రంజిత్ రెడ్డికి లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరుతో పదిమంది డమ్మీ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ తనదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 12 స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించబోతుదన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశంలో 400 స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థులు లేరని, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మైనార్టీల కోసం వాయనాడ్ పారిపోయారని ఆయన విమర్శించారు. ఈ ప్రచారంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి నాయకులు మధుసూదన్, యాదగిరి రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం

## ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 09) : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజారిటీ గెలవబోతున్నారని కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్, తలారి ప్రేమ్‌కుమార్, కొరివి గణేష్, కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, పీఎస్ కుమార్, జీ.శివకుమార్‌లు అన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని విగ్నేశ్వర కాలనీ బృందావన్ కాలనీలో ఇంటింటికి తిరిగి వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఈ ఎన్నికలు మంచికి, చెడుకు మధ్య జరుగుతున్నాయన్నారు. బీజేపీ,బీఆర్‌ఎస్‌లు ఎన్నికల్లో ఓట్ల కోసం వికృత క్రీడలు ఆడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎన్నో ఆటు పోట్లను తట్టుకొని రాష్ట్రంలో అధికారం చేపట్టిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలతో కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగేష్ ముదిరాజ్, భోగాల బాలకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువకుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు

## -మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 09) ః క్రీడలతో యువకుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయని మాజీ కె.ఎస్ రత్నం అన్నారు. కొండా వెంకట్‌రంగారెడ్డి జస్టిస్ కొండా మాధవరెడ్డి ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా చేవెళ్ల పట్టణంలోని కేవీ రంగారెడ్డి గ్రౌండ్‌లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో వికారాబాద్ గోపాల్11 జట్టు విన్నర్‌గా, చేవెళ్ల స్ట్రైకర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. విన్నర్, రన్నర్ క్రీడాకారులకు మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులు, జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి చెందినప్పుడు కుంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలన్నారు. ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌లలో పాల్గొనడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారుల ప్రతిభ బయటకు వస్తుందన్నారు. అనంతరం టోర్నిలో ప్రతిభా కనబర్చిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ద సిరిస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, నాయకులు శ్రీనివాస్, అత్తెల్లి మధు, వైభవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుకోసం ఎంపీపీ విస్తృత ప్రచారం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 09): చేవేళ్ళ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుకోసం ఎంపీపీ మంద జ్యోతిపాండు విస్తృత ప్రచారం చేపట్టారు. గురువారం మండలంలోని ఆకులమైలారం గ్రామంలో గడపగడపకు ప్రచారం, ఉపాధి హమీ కూలీలలో సమావేశం ఏర్పాటు చేసి కమలం పువ్వు గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోడి మూడవ సారి ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. చేవేళ్ళలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యక రలు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా రద్దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర-కుతంత్రాలు

- కొడంగల్‌ను మహబూబ్ నగర్‌లో చేర్చే యోచన
- చేవెళ్లను జిల్లా కేంద్రంగా చేసే ఆలోచన
- జిల్లాను రద్దు చేస్తే తీవ్రంగా ఉద్యమిస్తాం
- తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (మే 09): వికారాబాద్ జిల్లా ను రద్దు చేసి చేవెళ్ల ను జిల్లా కేంద్రంగా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.తమ నియోజకవర్గమైన కొడంగల్ ను మహబూబ్ నగర్ జిల్లాలో కలిపే యోచనలో ఉన్నట్లు ఆయన చెప్పారు. తాండూరు పట్టణంలోని తమ నివాసంలో గురువారం సాయంత్రం పలువురు ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల,పాలన సౌకర్యార్థం గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో 33 జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని జిల్లాలను కుదింపు చేసే కుట్ర పన్నుతున్నదని,అందులో వికారాబాద్ కూడా ఉన్నదని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాను రద్దు చేస్తే తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాలకు తీవ్ర అన్యాయం కలుగుతుందని అన్నారు. జిల్లా స్థాయికి చెందిన వివిధ శాఖల కార్యాలయాలు వికారాబాద్ లో ఉండడం తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని, జిల్లా రద్దు అవుతే అనేక కష్టాలు మొదలై వెనుక పడిపోతామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంల్ వికారాబాద్ జిల్లా కేంద్రంగా కావాలని ఎన్నో ఏళ్ల నుంచి వివిధ పార్టీల నేతలు తాను కూడా యంగ్ లీడర్స్ పేరుతో ఉద్యమాలు చేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. జిల్లా రద్దు అవుతే ఉద్యోగాలు రావని,ఇరవై ఏళ్ళ వెనకపడిపోతామని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తన స్వార్థం కోసం జిల్లా కాకుండా ఎన్నో కుట్రలు పన్నాడని,ప్రజల పోరాటంతో కేసీఆర్ అన్ని గుర్తించి జిల్లాను ఏర్పాటు చేశాడని ఆయన వెల్లడించారు. వికారాబాద్ జిల్లా జోగులంబా జోన్ లో ఉండేదని,ఉద్యమాలు జరగడంతో చార్మినార్ జోన్ లోకి వచ్చిందని ఆయన అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లా ఉన్నప్పుడు వికారాబాద్ జిల్లా వాసులు ఎన్నో కష్టాలు పడ్డారని,జిల్లా ఏర్పాటు తో ప్రజలకు ఎంతో సౌభాగ్యం కలిగిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి తమ స్వార్థం కోసం కొడంగల్ ను మహబూబ్ నగర్ జిల్లాలోకి మార్చుకొని జిల్లాను రద్దు చేసే కుట్ర సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 12 స్థానాలలో గెలుపొందనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని సర్వే లు ఇప్పటికే తథ్యం అని వెల్లడించాయని ఆయన తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక ఓట్లు వస్తాయని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నేతలు కాంగ్రెస్ లోకి వెళ్తున్నారని విలేకరులు తెలుపగా తమతమ స్వార్థం కోసం కొందరు వెళ్తుండగా మరి కొందరిని అధికార పార్టీ నేతలు బెదిరించి పార్టీలోకి చేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. మొత్తం మీద స్క్రాప్ నేతలు వెళ్లిపోయారని,ఒరిజినల్ నేతలు గట్టిగా ఉన్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బెదురింపులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన వెల్లడించారు. ఐదు నెలల లోపే కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ఆయన అన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజారిటీ తో గెలుపొందనున్నారని పైలెట్ రోహిత్ రెడ్డి వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు:అప్పు,నర్సింహులు, శ్రీనివాస్ చారి,విజయ్ కుమార్,ఆశన్న,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

## కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం


మృతి చెందిన మాణిక్‌బాయి (ఫైల్)

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 9): కొడంగల్ మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన భీమ్లానాయక్ భార్య మాణిక్‌బాయి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, గ్రామస్థులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 20150 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా తార్యానాయక్ మాట్లాడుతూ మాణిక్‌బాయి మృతి బాధాకరమని, ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని కుటుంబ సభ్యులను భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుల్జప్ప, వెంకటప్ప, శ్రీను, రుమ్యానాయక్, రామునాయక్, పెంట్యానాయక్, నర్స్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, హర్యానాయక్, రమేశ్‌నాయక్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాణిక్‌బాయి అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, గ్రామస్థులు

## అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న..

# లేయర్స్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ సీజ్

- ప్రజారోగ్యాన్ని పరి రక్షిండమే మా ప్రధాన కర్తవ్యం
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా : రఘు నాథ స్వామి



క్లినిక్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 09): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి లో లేయర్స్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లు - అవసరమైన అనుమతులు, లైసెన్స్‌లు లేకుండా నిర్వహిస్తుండడాన్ని గుర్తించినట్లు మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా: రఘు నాథ స్వామి తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, దీనికి అదనంగా యాజమాన్యం అక్రమంగా దంత వైద్యులను నియమించిందని, క్లినిక్ లో చర్మ సంబంధమైన ప్రక్రియలను మాత్రమే నిర్వహించడానికి అనుమతించిందని ఆయన వెల్లడించారు.ఈ పరిశోధనల వెలుగులో ప్రజారోగ్యాన్ని కాపాడటానికి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ : టి. రఘునాథ స్వామి తన బృందంతో కలిసి లేయర్స్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా, డి.ఎం అండ్ హెచ్.వో డాక్టర్: టి రఘునాథస్వామి మాట్లాడుతూ... ప్రజలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు నకిలీ వైద్యుల ప్రమేయం లేదా అనధికారిక వైద్య విధానాలపై అనుమానం ఉంటే, వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య అధికారి దృష్టికి తీసుకు రావాలన్నారు. అటువంటి నివేదికలు ఏవైనా ఉంటే క్షుణ్ణంగా పరిశోధించబడుతుందన్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం, వైద్య సేవల సమగ్రతను కాపాడుకోవడం తన ప్రధాన కర్తవ్యమన్నారు.ఈ ఆపరేషన్ లో.. మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా: గీతా ప్రసాద్, కూకట్‌పల్లి మెడికల్ ఆఫీసర్ డా: సౌమ్య, కూకట్పల్లి పీ.ఎస్.సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, లేయర్స్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ సీజ్ కోసం ఆరోగ్య శాఖ సిబ్బంది శ్రీనివాస్ పోలీసు శాఖ అధికారులతో కలిసి పంచనామా కార్యక్రమాన్ని నిర్వహించారు.



నోటీసులు అందజేస్తున్న దృశ్యం.

## తాండూరులో ధూమ్-ధామ్‌గా

# బీఆర్ఎస్ పార్టీ రోడ్ షో ప్రోగ్రాం

- రోడ్డు షోలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు, ప్రజలు




తాండూరు మేజర్ న్యూస్ (మే 09): తాండూరు పట్టణంలో గురువారం నాడు నిర్వహించిన రోడ్ షో ప్రోగ్రాం ధూమ్ ధామ్ గా సాగింది.మున్సిపల్ పరిధిలోని 9,10,11,12,28 వార్డులల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సాధ్యం కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని,దేవుని పేరిట బీజేపీ పార్టీ ఓట్లు అడుగుతున్నదని ఆయన ఎద్దేవా చేశారు.ఐదు నెలల లోపే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం మూలంగా కరెంట్,మంచి నీటి సరఫరా లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యర్థయిన కాసాని జ్ఞానేశ్వర్ ను ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు.తాండూరులో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని రోహిత్ రెడ్డి గుర్తుచేసారు.రాష్ట్రంలో అవినీతి అక్రమ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను,బీజేపీని చి కొట్టి బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ ఛైర్మెన్ రాజు గౌడ్,పార్టీ నేతలు:అప్పు,నర్సింహులు,నరేందర్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు,నేతలు:వెంకట్ రెడ్డి,అబ్దుల్ సలీమ్,బాషరత్,గుండప్ప, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి అభివృద్ధిలోనూ కేంద్రం నిదులే...

★ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్

కుల్కచర్ల మేజర్ న్యూస్ (మే 09):
మహిళలు తల ఎత్తుకొని జీవించేలా చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందనిజిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామి రెడ్డి లు అన్నారు.మండల కేంద్రములో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా అక్కా చెల్లెళ్ళ బాధలు తెలిసిన నాయకుడు కాబట్టే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చిన ఘనత మోదీఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అయోధ్యలో భవ్యమైన రామ మందిరం కట్టింది మోదీ నే గత 60 ఏళ్లలో కాంగ్రెస్ చేయని పనులను పదేళ్లలో మోదీ చేసి చూపెట్టాడనిఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినం, రైతులకు కిషన్ సమ్మాన్ యోజన రుణాలు, ఎరువులపై సబ్సిడి ఇచ్చింది మనం మోదీ ప్రభుత్వం అని ఆయన తెలిపార ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రాం, మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, పట్లోళ్ల హర్షవర్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు జెల్ల నర్సింలు, చాపల మల్లయ్య, పంతుల శివ, కోడిగే మల్లయ్య, పర్సాపురం వెంకట్ రాములు,కరణం శ్రీకాంత్, న్ చాకలి భీమయ్య, చాపల ఎల్లయ్య, లాలు, రాము, లోకల్ శీను, పగిద్యాల రాములు,తదితరులు పాల్గొన్నారు.


బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

# చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

## మామిడిపల్లిలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ సుక్క శివకుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 09):చేవెళ్లలో ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని బడంగ్ పేట్ కార్పొరేషన్ 11వ వార్డ్ కార్పొరేటర్ సుక్క శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి 11వ డివిజన్ లో కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు కార్పొరేటర్ సుక్క శివకుమార్.కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని గడపగడపకు పాంప్లెట్స్ పంచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలకులు 55 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 9 ఏళ్లలో చేసి చూపించారన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మామిడిపల్లి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు డివిజన్ ప్రెసిడెంట్ ఉదయ్,అఖిల్,శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ కోట్ల వెంకటేష్,డైరెక్టర్ కృష్ణ,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లిక్కి శ్రీనివాస్ రెడ్డి, సద్ది యాదగిరి, సురేష్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలతో అధకారంలోకి వచ్చిన కాంగ్రెస్

### -పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 09) ః కాంగ్రెస్ 420 హామీలతో అధికారంలోకి వచ్చిందని మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, కందవాడ ఎంపీటీసీ కావలి రవీందర్, నాయకులు కుర్వ మల్లేష్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా గురువారం పల్గుట్ట, కందవాడ, నారాయణదాస్‌గూడ, లొద్ది, కేసారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....అడ్డగోలి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. నేడు అడ్డగోలి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నానా కష్టాలు పెడుతుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల కోసం గొంతెత్తేది కేసీఆరే అని, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేశ్, డైరెక్టర్లు మహేశ్, కృష్ణ, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రాములు, బ్యాగరి నర్సింలు, మద్దెల చింటు, మహేందర్, దండు సత్తి, దర్శన్, రాంప్రసాద్, మాణిక్యరెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయం : మన్నె వాసవి నవీన్‌కుమాఠ



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 09) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయమని మాజీ వార్డు సభ్యులు మన్నె వాసవి నవీన్‌కుమార్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ 18 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. కేవలం బీజేపీ, బీఆర్ఎస్‌లో మోసపూరిత మాటలు చెబుతూ ఓట్లు అడుగుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బాబురెడ్డి, సదానంద్, మన్నె మోహన్, నిరంజన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : స్వామి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 09) : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల నాయకులు స్వామి అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ప్రజలు సైతం కాంగ్రెస్‌ను గెలిపించాక కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గుర్తించారన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇస్తే రాష్ట్రాన్ని కేసీఆర్ శాసిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలతో ప్రజలు విసిగిపోయారు

### బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 09) : బీఆర్ఎస్, బీజేపీ పాలనలతో ప్రజలు విసిగివేసారి పోయారని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యాదవ మిత్ర కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారం చేపడితే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను అమలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్రతో బిజెపి, కాంగ్రెస్‌కు వణుకు..



మణికొండ, మేజర్ న్యూస్ (మే 9)ః అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలకు మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కి, సెంట్రల్‌లో ఉన్న బిజెపి కి చెంప చెట్టుగా ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ని అత్యధిక మెజారితో గెలిపించాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని చెవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌రావును అత్యధిక మెజార్టితో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, కౌన్సిలర్లు వసంత్ చౌహన్, ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దొలు శ్రీరాములు కావ్య, శైలజావినోద్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్ సినియర్ అందెలక్ష్మణ్‌రావు, సింగదాసరి ప్రకాశ్, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, గొరుకంటి విఠల్, గుట్టమీద నరేందర్, బాబు, బండమీది మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపాలి

### -స్వచ్ఛందంగా కాసానికి మద్దతు తెలుపుతున్న కులసంఘాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 09) ః కుల సంఘాలు స్వంచ్ఛందంగా ముందుకొచ్చి బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కృషి చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, నవాబ్‌పేట్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని బర్కల రాంరెడ్డి ఫాంహౌస్‌లో గురువారం కులసంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....బడుగు, బలహీన వర్గాల వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కేటాయించారని, అత్యాధికంగా ఓట్లు ఉన్న బీసీలంతా ఏకమై బీసీ నాయకుని గెలిపించి బీసీలా సత్తా చూపించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 6 సీట్లు కేటాయించిందని తెలిపారు. బీసీలకు వచ్చిన మంచి అవకాశం అని, కలిసికట్టుగా ఉండి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించుకోవాలన్నారు. బీసీలు సంబరం చేసుకునే రోజు కేసీఆర్ మనకు కల్పించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు గౌరవం దక్కిందన్నారు. లీడర్లు పార్టీలు మారినంత మాత్రన ఏం కాదని, నాయకులు పటిష్టంగా ఉన్నారని, కాసానిని గెలిపించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ నాయకులు ఊరడి నర్సింలు, కసిరె వెంకటేశ్, కుర్వ మల్లేష్, దండు సత్తి, శంకరయ్య, కుమార్, మహేష్, మహేందర్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## హత్య కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులకు డిసిపిచే రివార్డులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 09): కడ్తాల్ మండలం మక్త మాధారం గ్రామ శివారులో ఇటీవల చోటుచేసుకున్న ఒక వ్యక్తి హత్యకేసును చాకచక్యంగా ఛేదించిన కడ్తాల్ పోలీసులను శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసిపి రంగస్వామిలు అభినందించారు. ఈ మేరకు గురువారం కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హత్యకేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడంలో కీలకభూమిక పోశించిన సి.ఐ శివప్రసాద్, ఎస్.ఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బందిని రివార్డులతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 09):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం జోరుగా సాగుతుందన్నారు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్. లోక్ సభ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలకు సూచించారు. రాబోయే ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని మరోసారి ఎంపీగా గెలిపించాలని శ్రీరామ కాలనీ కాలనీ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి నరసింహ, ఆవారి రమేష్, బిక్షపతి, జి రమణని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం

● యాలాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచినన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (మే 09)៖ మండలం పరిధిలో తాండూరు ఎమ్మెల్యే వివిధ గ్రామాలలో సుడిగాలి పర్యటనలో ముమ్మరగా చేరికల పర్వం కాంగ్రెస్ పార్టీలోకి ముమ్మరంగా చేరికల పర్వం కొనసాగుతున్నది. రేండ్లగడ్డతాండ బిఆర్ఎస్ మాజీ ఉప్ప సర్పంచ్ మాల్యా నాయక్,తాండూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవింద్ నాయక్,యాలాల కేంద్రంలో ముదిరాజ్ సంఘం, గౌడ్ సంఘం బిఆర్ ఎస్, బిజెపి కార్యకర్తలు పేరి రాజేందర్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా ఆధ్వర్యంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు బీజేపీ,కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. యాలాల కేంద్రంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. అదేవిధంగా ప్రజా సమస్యలను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముగిసిన వెంటనే అభివృద్ధి పనులకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ప్రభుత్వాలు ఉంటే అభివృద్ధి ఎంతగానో చేయొచ్చని అందుకోసం కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి ప్రజలు తీసుకురావాలని మీ అమూల్యమైన ఓటును వేసి పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో రోజురోజుకూ కాంగ్రెస్ పార్టీలోకి ప్రవాహంలా ఇతర పార్టీలవారు వచ్చి చేరుతున్నారుఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రతిపక్షాలు కంగుతింటున్నాయిముమ్మరగా చేరికల పర్వం బిఆర్ఎస్,బీజేపీ పార్టీలను వీడుతున్న ముఖ్య నాయకులు, కార్యకర్తలుకాంగ్రెస్ లోకి ఊపందుకున్న చేరికలు రోజు రోజుకూ పెరుగుతున్న బలగంతో పార్టీ శ్రేణుల్లో చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపు ఖాయం అన్నారు. నూతనోత్తేజం సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మక ఎత్తుగడలతో కంగుతింటున్న ప్రతిపక్షాలు పోటీ బీజేపీ కాంగ్రెస్ పై జనం చర్చలు ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తంరావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అశోక్ నాయి గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు శేఖర్,జుంటుపల్లి విజయ్ కుమార్, రమేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్,పృథ్విరాజ్ గౌడ్,అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప, గాజుల నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



# తాండూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు నాయకులు

తాండూరు మేజర్ న్యూస్ (మే 09)៖ తాండూరు పట్టణంలో గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తించారు. పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన ఇంటింటికి ప్రచారం చేశారు. ముందుగా పట్టణంలోని పాండురంగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజారుల చేత తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం 2,3,4,5,6,25 వార్డులల్లో ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని, ఇందులో భాగంగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు తమ ఉనికి కోసం పోటీలో ఉన్నాయని,ఆ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి స్పందన ఉన్నదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్ రెడ్డిని ఇరికించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, పార్టీ నేతలు: మురళి కృష్ణ గౌడ్,ప్రభాకర్ గౌడ్,అబీబ్ లాలా,పరిమిలా, నీరజ బాల్ రెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముమ్మరంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

● ప్రచారంలో గులాబీ శ్రేణుల జోష్
● చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగరాలి ● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (మే 09)៖ మండలం పరిధిలోని, యాలాల,రాఘవపూర్ పలు గ్రామలలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు నయా జోష్ నింపారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ గ్రామలలో కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే13న జరగబోయే లోక్ సభ ఎన్నిక ల్లో ఈవీఎం మిషన్ లో 1వ నంబర్ మీద నొక్కి కారు గుర్తుపై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినతీరును వివరిస్తూ కాంగ్రెస్ బీజేపీ వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ మొదటి వరుసలో 1వ క్రమసంఖ్య కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలకు వివరించారు గత కెసిఆర్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు రైతులకు ప్రజలకు అమలుచేసిన రైతుబంధు 24గంటల కరెంటు, కల్యాణలక్ష్మి,షాదీముబారక్ ఇంటింటికి మంచినీరు రైతుల ధాన్యం కొనుగోలు కేసీఆర్ కిట్టు,పెన్షన్లు,ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కనీసం గత కేసీఆర్ ప్రభుత్వం కొనసాగించిన పథకాలను కూడా అమలు చెయ్యట్లేదు కాబట్టి కాంగ్రెస్ బీజేపీ లను నమ్మి మళ్ళీ మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి, కోస్గి వెంకటేష్, ప్రకాష్ గౌడ్,అగ్గనూర్ శ్రీశైలం మహేశ్వర్ రెడ్డి (దత్తు) బానాపూర్,కిష్టాపూర్, లక్ష్మీనారాయణపూర్, ముకుందాపూర్,ముద్దాయి పేట్, తిమ్మాయిపల్లి, జక్కేపల్లి, గోరేపల్లి, అన్నాసాగర్, డాక్టర్ సాయిలు, శేఖర్ రెడ్డి, కృష్ణ కుమార్,వివిధ గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపిలో భారీగా చేరికలు



బీజేపి పార్టీలో చేరుతున్న నాయకులు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 09)៖ తాండూర్ మండలంలోని జనుగుర్తి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖాపురం ఆంజనేయులు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ సీనియర్ నాయకులు సాయి రెడ్డి సమక్షంలో జిన్గుర్తి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పిఎసిఎస్సి డైరెక్టర్ సిద్దయ్య స్వామి, పందిగొట్టే రాములు, జె.నర్సింలు జి.శ్రీనివాస్ ఎన్.నవీన్ మరి యు కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులను పార్టీ కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వడ్ల విజయ్ కుమార్ బిజెపి ఉపాధ్యక్షులు నక్కల రమేష్ పాల్గొన్నారు.

# కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యండి.. కొండాని గెలిపించండి

● ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా

● ఎంపిపి సమక్షంలో బీజేపీలోకి చేరికలు

యాలాల మేజర్ న్యూస్ (మే 09)៖ మండలం పరిధిలోని ముకుందాపూర్, సంగెంకుర్దు గ్రామంలో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారంలో భాగంగా బీజేపీలోకి ముకుందాపూర్ మాజీ ఉప సర్పంచ్ రాజు తోపాటు సుమారు 50 మంది కార్యకర్తలతో కలిసి యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరిక మూడోసారి దేశానికి మోడీ అవసరం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకెళ్తుందని కావున మేము బీజేపీ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పలు గ్రామాల్లో బిజెపి బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలని కోరారు,ఈవీఎం మిషన్ లో రెండవ క్రమ సంఖ్యపై నొక్కి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో అరుణ్,శంకర్ రెడ్డీ తదితరులు ఉన్నారు.





# పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదు

● 13 తారీఖున ప్రజలు ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి

● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 09)៖ ప్రజలకు చేసిన మోసానికి 13 తారీఖున కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుతారని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు మండల పరిధిలోని కోట్ బాస్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాల అంజిలప్ప, కుర్వ శీను, విష్ణు, రాఘవేందర్, దత్తు, లక్ష్మప్ప, సమప్ప, బద్రి తదితరులు గులాబి కండువా కప్పిపి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మొగులప్ప, మాజీ సర్పంచ్ నాగార్జునా తదితరులున్నారు.

# లోక్ సభ ఎన్నికలలో అధికారులు
# తమ విధులను సక్రమంగా నిర్వహించాలి

● పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.ప్రియాంక శుక్లా



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.ప్రియాంక శుక్లా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 09)ః లోక్ సభ ఎన్నికలలో ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి జిల్లాలో నోడల్ అధికార్లకు,పోలీస్ అధికారులకు తమరికి కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని సాధారణ పరిశీలకులు డాక్టర్: ఎం.ఎస్.ప్రియాంక శుక్లా అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ లోని వి సి హాల్ లో జరిగిన సమావేశంలో పోలీస్ పరిశీలకులు డాక్టర్: రామేశ్వర్ సింగ్, వయ్య పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా జిల్లా ఎన్నికల అధికారి, గౌతం , పోలీస్ అధికారులు, ఏ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు ఈ సమావేశం పాల్గొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో మూడు రోజులు (72) గంటల కంటే ముందు పోలింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు, ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్ ఎస్టి, ఎఫ్ఎస్టి, వివిఎస్టి, అకౌంటింగ్ టీం, ఎంఎంసి, ఎక్స్పెంజ్ సభ్యులు సమర్ధవంతంగా భాద్యతలు నిర్వహించాలని సాధారణ పరిశీలకులు డా. ప్రియాంక శుక్లా అన్నారు. పోలింగ్ స్టేషన్ రూట్ లలో ఎన్నికల నిర్వహణ సామాగ్రిని సంబంధిత సెక్టోరియల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ టీవీలు ఏర్పాటు చేయాలన్నారు. బి ఎల్ ఓ లు ఓటరు స్లిప్పులను 100% పంపిణీ చేసే లా చూడాలన్నారు.వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన మెడికల్ కిట్స్ అందు బాటులో ఉంచాలన్నారు. చల్లటి త్రాగునీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, 108 అంబులెన్స్, అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో షామియానాలు, కుర్చీలు, చల్లటి మంచినీరు, టెయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు ,వీల్ చైర్ లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.100 మీటర్ల దూరం లైన్ మార్క్ ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం ఐదు గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. సెల్ ఫోన్లు అనుమతించ డం జరగదని తెలిపారు.పోలీస్ అబ్జర్వర్ రామేశ్వర్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపులో పెట్టే బాధ్యత పోలీస్ యంత్రాఒగం పై ఉందని అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్ పోస్టులు ఎన్నికలు పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు.వయ్య పరిశీలకులు మనోజ్ అలాయిస్ లక్రా మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం,నగదు పై అధికారులు దృష్టి కేంద్రీకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్,సైబరాబాద్ డిసీపి నిఖిత పంత్,రాచకొండ డిసీపి పద్మ, అదనపు కలెక్టర్ లు అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఏఆర్ఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిజెపిని, బిఆర్ఎస్ ఓడించండి!

● కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలి ● సిపిఎం పిలుపు



ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

దోమ, మేజర్న్యూస్ (మే 09)ః మే 13 న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపి, బిఆర్ఎస్ లను ఓడించాలని ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని నేడు సిపిఎం ఆధ్వర్యంలో రాకొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సిపిఎం మండల నాయకులు ఎహ్. సత్యయ్య, రఘురామ్ మాట్లాడుతూ... తెలంగాణ చైతన్య వంతమైన ప్రాంతం. ఎర్రజెండా నాయకత్వంలో దొరల దౌర్జ్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపిన తెలంగాణ గడ్డ.ఎన్ని మాతాలున్నా, మతసమరస్యం వర్థిల్లినది ఈ నేల. అట్లాంటి ఈ నేలపై బిజెపి కన్నేసింది.ఎన్ని కుట్రలు చేసైనా,మతాల మధ్య చిచ్చు పెటైనా ఎక్కువ ఎంపీ సీట్లు గెలువాలని కాషాయం పార్టీ కపట నాటకం ఆడుతుంది, కాషాయం కమ్మల్ని చుస్తే ఈ నేల ఉరుకుంటుందా..? అందుకే బీజేపీకి ఈ తెలంగాణ నేలపై ఒక్క సీటు రాకుండా అడ్డుకోవాలి అన్నారు.బిజెపి ఆశగా అర్రులు చాస్తున్న రాష్ట్రం తెలంగాణ ఇప్పటికి దానికి ఇక్కడ ఛాన్స్ రాలేదు. కాని ఎంపీ సీట్లు గెలిచి విషపు పడగ విప్పాలని చూస్తున్నది.గతంలో నాలుగు ఎంపీ సీట్లు గెలిపిస్తే ప్రాంతంలో ఏ ఒక్క అభివృద్ధి ప్రాజెక్టు తీసుకరాలేదు. పెండింగ్ ప్రాజెక్ట్ తెచ్చింది లేదు. దేశంలో మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యింది. వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి మతోన్మాదం రెచ్చగొట్టే పని చేస్తుంది. అందుకే బిజెపి బందిఖానాగా తెలంగాణ ను చెయ్యొద్దు దేశం మొత్తం బిజెపి నుంచి విముక్తి చెయ్యాలని పిలుపునిచ్చారు. లౌకిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డి ని గెలిపించాలని సిపిఎం నేడు రాకొండగ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
# డా.రంజిత్ రెడ్డికే మాలల మద్దతు

● మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య



వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 09)ః కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ ల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ఆ పార్టీ పెద్దలే చెబుతున్నారని రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటే కేంద్రంలో బిజెపిని గద్దెదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ లతో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని దళిత, బహుజనులకు విజ్ఞప్తి చేశారు. బిజెపి పాలనలో దళిత, గిరిజన, మైనార్టీల తోపాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని, ఈ దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు మన ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు మూడు ప్రత్యేక కార్పొరేషన్ల తోపాటు అన్ని కులాల అభివృద్ధికి కార్పొరేషన్ లను ఏర్పాటు చేశారని, దళిత, బహుజనులు మరింత అభివృద్ధిలోకి రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చెన్నయ్య పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని దళితులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని సబ్ ప్లాన్ నిధులను సైతం పక్కదారి పట్టించారని ఉద్యోగాలు కల్పించక విద్యార్థి నిరుద్యోగులను కెసిఆర్ మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మాల మహానాడు జిల్లా నాయకులు కె.రఘునాథ్, వసంత్ కుమార్, ఈశ్వర్ జి.రమేష్,వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకులు
# గడప గడపకు ప్రచారం



బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసంప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం,మేజర్న్యూస్(మే 9): చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ బాదావత్ రవినాయక్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ బిజేపీ పార్టీలకు డిపాజిట్లు రావని బీఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ అధిక మెజార్టీతో గెలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సప్పిడి రాజు ముదిరాజ్, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చేవేళ్లలోబీజేపీ గెలుపు ఖాయం



మహేశ్వరం,మేజర్న్యూస్(మే9): చేవేళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖయామని బీజేపీ మైనాటి అధ్యక్షులు సయ్యద్ ఫరీద్ ఖాద్రీ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో బీజేపీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ చేస్తున్న అభివృద్ధికి ఓటు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపీ యాదవ్,గుర్రం యాదయ్య, బీజేవైఎం నాయకులు చింటు,ఆకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే
# పేదల జీవితాల్లో వెలుగులు

– టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్



ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్, మేజర్న్యూస్ (మే 09): కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని టిపిసిసి సభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పదేండ్ల బిజెపి ప్రభుత్వ హాయంలో నిత్యావసరాలు, పెట్రో, డిజిల్ ధరలు ఆకాశన్నంటి పేద, మధ్యతరగతివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం రేఖ్యతాండలో గురువారం కాంగ్రెస్ మండల కమిటి అధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా ముదిరాజ్‌లతో కలిసి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి మల్లు రవికి మద్ధతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలు, 5 న్యాయ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలరాజ్, నారాయణ గౌడ్, శ్రీనునాయక్, కృష్ణ నాయక్, వాసునాయక్, సక్రు నాయక్, సేవ్య నాయక్, రవి నాయక్, హరి నాయక్, రమేష్ నాయక్, రాము నాయక్, లాల్య, అచాలి, లక్ష్మి, బద్ది, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి ఓటర్ స్లిప్పులు అందజేయాలి

- పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 09): లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ వి సీ హాల్‌లో ఎన్నికల పై మల్కాజిగిరి, మేడ్చల్ ,కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఉప్పల్, ఏఆర్వో లకు తగిన సలహాలు,సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజవుగా, పారదర్శకంగా జరిగేలా ఏ ఆర్ ఓలు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు కూడా క్రితంలో విధులు నిర్వహించిన విధంగా అదే స్ఫూర్తితో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి సెగ్మెంట్‌లో ఓటర్ స్లీప్‌లను 100% పంపిణీ జరిగేలా చూడాలని, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఏఆర్ఓలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఎలాంటి అసౌకర్య కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య,ఏ ఆర్ ఓ లు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తాం

- సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యం
- 2వ డివిజన్లో కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఇంటింటికి ప్రచారం

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 09): మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్2వ డివిజన్ స కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్అన్నారు. ఈ మేరకు కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా డివిజన్ పరిధిలోని సౌత్ పంచవటి కాలనీ,కాకతీయ నగర్ కాలనీ,ధరణి కాలనీ,సూర్యోదయ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని,తెలంగాణ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,ఎక్కడ చూసినా కాంగ్రెస్



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

పార్టీకి మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని, మల్కాజ్గిరి మహిళా ఎంపీ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని, సుభాష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ధరణి కాలనీ అధ్యక్షుడు ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి,శ్రీనివాస్ నాయక్,శివుడు,సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షుడు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు బాపిరెడ్డి,కోశాధికారి నటరాజ్, నరహరిరెడ్డి, హుస్సేన్,రమేష్ ,మహేందర్, భూషణ్, కరుణాకర్ రెడ్డి,మహిళా నాయకురాలు పరమేశ్వరి, కళావతి, అనిత,డి.లక్ష్మి, సౌజన్య, ఏ.లక్ష్మి, మహతి,సునీత,రాజేశ్వరి, ఉష, డివిజన్ నాయకులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిగిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి రోడ్ షో

## భారీగా తరలివచ్చిన బిజేపీ శ్రేణులు



పరిగి మేజర్ న్యూస్ (మే 09): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పరిగి పట్టణంలో బిజెపి పార్టీ అధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. కొడంగల్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ముందు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయాన్ని అందుకోబోతుందని, చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లో రెండు లక్షల కోట్ల మెజారిటీతో తాను విజయం సాధించబో తున్నట్లు ఆయన తెలిపారు.దేశ ప్రజలందరి ఆకాంక్షను నెరవేర్చడ ంలో సంక్షేమం అందించడంలో నరేంద్ర మోడీ విజయం సాధించారని అందుకనే ఆయనను మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు యావత్ దేశం మొత్తం ఎదురు చూస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మతతత్వ పార్టీ అని ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి 4 లక్షల ముఖ్యమైన ఓట్లు తన వెంట ఉన్నాయని చెప్పుకుంటూ కొన్ని వర్గాల ప్రజలను కించ పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. కబ్జా కోరైనటువంటి రంజిత్ రెడ్డిని చేవెళ్ల ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిగి రోడ్ షో లో పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ, బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికే చేవెళ్ల ప్రజల ఆశీర్వాదం

- కొండా తనయుడు కొండా విశ్వజిత్ రెడ్డి
- బిజెపిలో చేరిన ఎంపిటిసి గోపాల్, మాజీ సర్పంచులు



బీజేపిలో చేరిన నాయకులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 09):
ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి చేవెళ్ల ప్రజల సంపూర్ణ ఆశీర్వాదాలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి కుమారుడు కొండా విశ్వజిత్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన సమక్షంలో వికారాబాద్ మండలం గొట్టిముక్ల ఎంపిటిసి గోపాల్ కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గం లో ఎక్కడ చూసినా బిజెపి ప్రభంజనం కనిపిస్తోందని అన్నారు. చేవెళ్ల ప్రజలు అంతా భారతీయ జనతా పార్టీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు రెండు లక్షల ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించబోతున్నారని తెలిపారు. మచ్చ లేని నాయకుడైన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంత సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని అలాంటి నాయకుడైతేనే ప్రజల కష్టాలన్నీ తీరుస్తాడని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు చేవెళ్లలో ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశం సుభిక్షంగా ఉంటుంది

## –గొంగళ్ళ బాలేష్ కురుమ



ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న సీనియర్ నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 09) : భారతతేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ పాలన మళ్ళీ రావాలని బీజేపీ సీనియర్ నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ, ఎమ్రాల్డ్ పార్కు, ఇస్మాయిల్ ఖాన్ గూడలో గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటేల రాజేందర్ మద్దతుగా స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలేష్ కురుమ మాట్లాడుతూ ఐటి హబ్ రావాలన్న ఇండస్రీటయల్ కారిడార్ కావాలన్నా ప్రధాని నరేంద్ర మోడితోనే సాద్యమని అన్నారు. దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే నరేంద్రమోడి మూడవ సారి ప్రధానమంత్రి కావల్సిన అవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. మాల్కజిగిరి నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే ఈటేలతోనే సాధ్యమని ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ నాయక్, అజయ్ యాదవ్, అశోక్, శ్రీనివాస్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి గెలుపు తథ్యం

## – కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు



ఇంటింటికి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 09) : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు తథ్యంమని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపలిటీ 12వ వార్డు పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మర్పల్లి, మేజర్ న్యూస్ (మే 09):
మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో కోటపల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతు గురువారం ఉదయం మృతి చెందింది. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి ఎల్లమ్మ అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా స్థానిక ఎంపీటీసీ మొరంగపల్లి స్వప్న సురేష్ గ్రామస్తులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# సహకార సంఘం డైరెక్టర్ పాండురంగారెడ్డి కాంగ్రెస్‌లో చేరిక



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 09): కందుకూరు పీఏసీఎస్ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాధ పాండురంగారెడ్డి కాంగ్రెస్ కండువా కుప్పుకున్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు మైనార్టీ సంఘం నాయకులు ఫసియోద్దిన్ (నవాబ్), సాటు రాములు, మల్లగల్ల శ్రీశైలం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణనాయక్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, సోలిపేట అమరేందర్‌రెడ్డి, ఎండి మున్వార్, తదితరులు పాల్గొన్నారు.



★★ కందుకూరు మండ లం మాదాపూర్, పెద్దమ్మతండ గ్రామాల నుండి జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మెఘావత్ వినోద్, ముడావత్ గణేష్, వంకడావత్ జగన్, కుమార్, వాలియా, సంతోష్,లోకేష్, సురేష్, విస్ణు, చింటు, రాకేష్, రాజేష్, వర్ధన్, కిరణ్ సాయి, కార్యకర్తలు చేరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు సబావత్ కృష్ణనాయక్, డిల్లీ శ్రీధర్, మంద సాయిలు, అనేగౌని పాండు గౌడ్, అదిమూలం శ్రీకాంత్, అనిల్,కరుణాకర్‌రెడ్డి, బోడ శంకర్, సబావత్ రవి నాయక్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి - బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 09) : బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శిగా అల్లవాడ గ్రామానికి చెందిన సామ నరేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకుని గురువారం పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో పార్టీని పటిష్టపరుస్తానని తెలిపారు. పార్టీలో ఏ అవకాశం వచ్చిన పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. పార్టీలో అందరిని కలుపుకుని పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, నాయకులు కసిరె వెంకటేశ్, కృష్ణ, దండు సత్తి, కుమార్, ఊరడి నర్సింలు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



# రేవంత్‌రెడ్డి రోడ్ షో కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులంతా తరలిరావాలి

**- నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహ్మాయాదవ్**



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 09): మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్ర వారం షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రం లోని అంబేద్కర్ చౌరాస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రోడ్ షో కార్య క్రమం నిర్వహించడం జరుగుతున్నట్లు నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహ్మాయాదవ్ తెలిపారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సాయంత్రం 5గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతుండగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి , కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొననున్నారని ఆయన వివరించారు. ఈ మేరకు రోడ్‌షో వివరాలను గురువారం జంగా నర్సింహ్మాయాదవ్ వెల్లడిస్తూ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు నందిగామ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ కమిటిల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని జంగా నర్సింహ్మాయాదవ్ కోరారు.

# గత ప్రభుత్వ తప్పిదాలతోనే నీటి కష్టాలు

## జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ ( మే 09): గత బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలతోనే తెలంగాణలో నీటి కష్టాలు వచ్చాయని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం కందుకూరు మండల పరిదిలోని బాచుపల్లి, జైత్వారం,కేకే బస్తిలో గడపగడపకు ప్రచారం నిర్వ హించారు. పాండంగారెడ్డి, జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ కార్య కర్తలతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ... గత బీఅర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలతోనే నేడు నీటి కష్టాలుగత ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా ఇంకా బీఅర్ఎస్ నాయకుల తీరు మార లేదన్నారు. కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయని నిసిగ్గుగా బీఅర్ఎస్ నాయకులు పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పది సంవత్సరాలలో ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఅర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు మాసాలలోనే ఆరు పథకాలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెట్టడం ఎంత వరకు సమంజసమో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసు కోవాలని అని అన్నారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలనుకోవడం అవివేకమన్నారు. రైతులకు ఇబ్బంది వచ్చింది అని కేసీఆర్ దుష్ప్రచారం చేయిడం విడ్డూరంగా వుంది అని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కట్టిన కాళేశ్వరం కుంగి పోయి నీళ్ళన్నీ కిందకు పోయాయనీ తెలిపారు. 39 వేల కోట్లు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ చేపట్టినా, నీటి నిల్వ కు భిన్నంగా పనులు జరిగి ప్రయోజనం లేకుండా పోయిం దన్నారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి నీళ్లు రాకుం డా చేసింది కేసీఆర్ కదా అని ప్రశ్నించారు. తెలం గాణా లో మంచినీరు, కరెంటు, రైతు రుణమాఫీ ఇవ్వాలనేది తమ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పొద్దుటూరి భోజ రెడ్డి, ఇటమోని శంకరయ్య యాదవ్, బూత్ అధ్యక్షులు దీప తిరుపతిరెడ్డి, కోఆర్డినేటర్ సీనియర్ నాయకులు చల్లకిష్టారెడ్డి ఓర్స్ నరసింహ, డేరంగుల వెంక టరమణ, సంగం మహేందర్ ముదిరాజు బాచు పల్లి అధ్యక్షుడు చెవులపల్లి క్రిష్ణ, మాజీ సర్పంచ్ ఆరోగ్య రెడ్డి,శ్రీశైలం, వెంకటేశ్,విజయ్,తామాస్, పి. మహేందర్, సంగం రామచంద్రి ,పసుపు అంజయ్య, ఈ. బాల్ రెడ్డి, యుగందర్ రెడ్డి, రాజశేఖర్ పొట్టి చిన్నయ్య బక్క యాదయ్య, ఓర్సు శంకర్ నాయకులు పాల్గొన్నారు.

# చేవేళ్లలో రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో ఖాయం

★టీపీసీసీ ప్రచారకమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి

★రంజిత్‌రెడ్డి గెలవాలని జాహంగీర్ ఫీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 09): చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గడ్డం రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని గురువారం జాహంగీర్ ఫీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రజలు తిరస్కరిస్తున్నారని, ఆయా పార్టీలకు డిపాజిట్‌లు కూడా గల్లంతు అవుతాయని అన్నారు. చేవేళ్లలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని గెలుపే లక్ష్యంగా రంజిత్‌రెడ్డి ప్రచారంలో దూసుకపోతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని, కేంద్రం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్లావత్ శ్రీనునాయక్, జగదీష్, కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, నాగిళ్ల రవీందర్, ఎల్మటి శేఖర్‌రెడ్డి, బాలు నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌కు బ్రహ్మరథం

**కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 09) : ఎన్నికల ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ వార్డు కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని కపిలానగర్‌లో ఇంటింటికి తిరిగి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షాపురం శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ రెండు రోజుల్లో ప్రజలకు కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలను వివరించి గెలుపు కోసం పోరాడాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లు చిత్తుచిత్తుగా ఓడిపోతాయని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మనీష్‌గౌడ్, లక్ష్మణ్,గణేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి ప్రధాని మోదీతోనే సాధ్యం

**జోరుగా ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 09):దేశ అభివృద్ధి ప్రధాన మంత్రి నరేంద్ర మోదితోనే సాధ్యమని అన్నారు జల్ పల్లి బిజెపి నాయకులు.జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బిజెపి బలపరిచిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు బీజేవైఎం జనరల్ సెక్రెటరీ గౌర మురళి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి గ్రామ ప్రజలందరూ బిజెపి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఢిల్లీలో మరోసారి ప్రధాని మోదీకి పట్టం కట్టాలని ప్రజలు ఎంతో పట్టుదలతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, మరోసారి మోదీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, ఎం శ్రీకాంత్,వై రాము, నర్సింగ్ రావు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు పక్కా.. : గిరిజన నాయకులు శంకర్ నాయక్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ నాయక్

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 09): చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు పక్కా అని గిరిజన నాయకులు శంకర్ నాయక్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో గిరిజన నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...15 రోజులుగా ప్రతి పల్లె పల్లె తిరగడం జరుగుతుందని,ప్రజలు కాంగ్రేస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రంజిత్ రెడ్డి గెలుపు ఇప్పటికే ఖాయమని, మెజార్టీ కోసం మాత్రమే ప్రచారం జరుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని,కేంద్రంలో కాంగ్రెస్ అధికారం వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని వివరించారు. బీజేపీ 10 సంవత్సరాలు పరిపాలించిన దేశం అభివృద్ధికి నోచుకోలేదని మండిపడ్డారు. జిఎస్టీ ల పేరుతో పేద ప్రజల నడ్డి విరిచిందని ఎద్దేవా చేశారు.ప్రజల అమూల్యమైన ఓటును ఆలోచించి వేయాలని, అభివృద్ధి సంక్షేమమే ప్రజలకు ముఖ్యమన్నారు.మత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీని నమ్మొద్దని,బీజేపీని ప్రజలు బొందపెట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. చేవెళ్ల అభివృద్ధి కోసం రంజిత్ రెడ్డి పని చేస్తారని ఈవీఎం లో 3వ నంబర్ పై ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు అనిల్,శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

# క్రీడలలో గెలుపోటములు సహజం

- విజేతలకు బహుమతులు ప్రధానం
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం.

పూడూరు మేజర్ న్యూస్ (మే 09): క్రీడలలో గెలుపోటములు సహజమేనని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి రూ.70,000 తాండూర్ క్రికెట్ టీం,ద్వితీయ బహుమతి రూ.30,000 మన్నెగూడ టీం గెలుపొందడం జరిగింది విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానంతో పాటు సీల్డ్ కవర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడపై ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసంతో పాటు ఎలాంటి రోగాలు దరిచేరమని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కదుమూరు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అజీమ్ పటేల్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, యువజన సంఘాల సభ్యులు ఇరుజట్ల క్రికెటర్లు తదితరులు పాల్గొన్నారు.

### బహుజన బిడ్డను దీవించి – బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి

# స్వతంత్ర అభ్యర్థి మల్లేశ్ గౌడ్


ప్రచారం చేస్తున్న నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (మే 09): ఎస్సీ ఎస్టీ బీసీల అభివృద్ధి జరగాలంటే బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి మల్లేష్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని గొంగుపల్లి మన్నెగూడ కండ్లపల్లి తదితర గ్రామాలలో బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనులకు రాజ్యాధికారం కావాలంటే మీ బీసీ బిడ్డకు ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని అన్నారు. అగ్రవర్ణాల పార్టీలలో పేద ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుందని తెలిపారు. తనను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే కార్పొరేట్ స్థాయిలో పేదలందరికీ విద్యా వైద్యం అందేలా చూస్తానని తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీలో కొట్లాడాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం


ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దోమ, మేజర్న్యూస్ (మే 09): దోమ మండలపరిధిలో ని బొంపల్లి గ్రామములో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతు గా గ్రామములోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోయిని చంద్రశేఖర్ ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఎలా బారి మెజారిటీ ఇచ్చినమో అంతకన్నా ఎక్కువ మెజార్టీ బొంపల్లి తరుపున ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 5 హామీ లు అమలు చేసిందని, మరొక హామీ రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయలు ఆగస్టు 15 తేది వరకు కాంగ్రెస్ పార్టీ తప్పకుండా చేస్తుందన్నారు. ఎప్పుడు లేని విదంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. గృహ లకు ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, 10 లక్షల వరకు ఉచిత ఆరోగ్య శ్రీ, గృహ లక్ష్మి ఇంకా మరెన్నో ప్రజలకు ఉపయోగా పడే కార్యక్రమాలు 100 రోజుల్లో నే చేశామన్నారు. ప్రతి ఒక్కరు అసెంబ్లీ ఎలక్షన్ లో పార్టీని నమ్మి ఎలా ఓట్లు వేశారో ...ఈ సారి పార్లమెంట్ ఎలక్షన్ లో అలాగే మీ ఓటు ను కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని వారు గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగుల నేతకు ఓటు వేయండి బీఆర్ఎస్ నాయకులు



దోమ, మేజర్న్యూస్ (మే 09): దోమ గ్రామంలో బిఅరెస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ఉపాధి హామీ కూలీలను కోరుతున్న దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ భోయిని లక్ష్మయ్య, వార్డ్ సభ్యులు డప్పు రమేష్,ఉదనారావు పల్లి నాయకులు గోళ్ళ శ్రీనివాస్,కొస్గి రాములు,మైనోద్దిన్ తదితర నాయకులు పాలుగోన్నారు.

# రాకొండ తాండలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



దోమ, మేజర్న్యూస్ (మే 09): దోమ మండల పరిధి లోని రాకొండ తాండలో గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ నెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపలవెంకటయ్య వెంకట్రాం రెడ్డి, చాపల శ్రీనివాస్, బద్రి, మజ్జిగ వెంకటయ్య, కొత్త అంజయ్య, ఇబ్రహీం, వడ్లసురేందర్, బండి శీను,బండి వెంకటయ్య, మంగ్య నాయక్,ఆనంద్ కుమార్,పిల్లి మురళి కృష్ణ, బండి శ్రీనివాస్, మజ్జిగ సంతోష్, కావలి మొగులయ్య,బండి జంగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి గుడ్–బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరిన విఠల్ నాయక్

- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (మే 09):
తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ గురువారం నాడు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,పలువురు నేతలతో కలిసి విఠల్ నాయక్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ తో ముచ్చటించి కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారు. కొన్నేళ్లుగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి అనుచరునిగా ఉంటూ వచ్చారు.రోహిత్ రెడ్డి మద్దత్తు తోనే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అయ్యారు. ఈ నేపథ్యంలో విఠల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:మురళీకృష్ణ గౌడ్,సురేందర్ రెడ్డి,నర్సిరెడ్డి, గురురాజ్, హనుమంతు, నర్సింహులు తదితరులు ఉన్నారు.

# సింబల్ లోడింగ్ యూనిట్లు స్ట్రాంగ్ రూంలలో భద్రం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 09): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఆరు సింబల్ లోడింగ్ యూనిట్ల ను పోటీలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతం పోట్రూ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం


ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 09): మల్కాజిగిరి లోక్సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డిని ఎంపీగా భారీ మెజారీటీతో గెలిపించాలని పీర్జాదిగూడ డిప్యూటిమేయర్ కుర్రశివకుమార్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఓటర్లకు విజ్ఞప్తిచేశారు నగరంలోని 17వ డివిజన్లో గురువారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పట్నం సునితా మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సి అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సరళ. శ్రీలత, దివ్య,మహేష్,సాయి, రాజు, శ్రీను, వార్డుసభ్యులు, కాంగ్రెస్ పార్టీనాయకులు మహిళానాకులు తదితరులు పాల్గొన్నారు.

# నియంత పాలనలో మాడ్గుల అభివృద్ధికి నోచుకోలేదు

- పదేండ్ల బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల హాయంలో మండలానికి చుక్క సాగునీరు అందలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో కెఎల్ఐ, డిఎల్ఐ పూర్తితోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు
- గ్యారెంటీ పథకాల అమలుతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన ఆరంభమైంది
- పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 09): కేంద్రంలో పదేండ్ల బిజెపి, తెలంగాణలో తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వాల నియంత విధానాల మూలంగా ఉమ్మడి జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతమైన మాడ్గుల మండలం సమగ్రాభివృద్ధికి నోచుకోలేదని మాడ్గుల మండల జడ్‌పిటిసి సభ్యులు, రంగారెడ్డి జిల్లా పరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా మన ప్రాంతానికి చుక్క సాగునీటి అందలేదని ఆయన విమర్శించారు. మాడ్గుల మండలం పకీరతాండ, దుబ్బతాండ, వాల్యతాండ, జయరాంతాండలలో గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిటిసి సభ్యులు ప్రభాకర్‌రెడ్డి హాజరై అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్‌లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్య, ఆయా తాండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రజలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే మహిళా న్యాయం, యువ న్యాయం, రైతు న్యాయం, శ్రామిక్ న్యాయం, సమానత్వ న్యాయం తదితరాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి-82 ఉపకాలువతో పాటు డిఎల్ఐ



కాలువ నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలాయని విమర్శించారు. తెలంగాణలో అసమర్థపాలన అంతమొందిందని, మాడ్గుల మండల అల్లుడైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ప్రజాపాలన ఆరంభమైందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా మన ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అమలుకాలేదని, జూన్ 5వ తేది నుండి గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ వంటి బృహత్తర పథకాలతో పాటు అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని జడ్‌పిటిసి వివరించారు. ఈ సందర్భంగా పకీరతాండ నుండి దొడ్లపహాడ్ రోడ్‌తో పాటు పకీరతాండ నుండి ఆమనగల్లు ప్రధాన రహదారికి అనుసంధాన రోడ్డును బిటిగా మార్చేలా చూడాలని తాండనాయకులు జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డిని కోరగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు పెద్దపీట వేస్తుందని, రెండు రోడ్లను బిటిగా మార్చేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు హామి ఇచ్చారు. ప్రజలంతా ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో చేత గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పకీరతాండ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామావత్ మల్లేష్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనుబావోజీ, దావు, ఆయా తాండాల నాయకులు , మహిళలు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించండి

**సిపిఎం ఆమనగల్లు ఏరియా కమిటీ కన్వీనర్ కానుగుల వెంకటయ్య**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 9 )అబద్ధాలు చెప్పి ప్రజలను మోసగిస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఎం ఆమనగల్లు ఏరియా కమిటీ కన్వీనర్ కానుగుల వెంకటయ్య కోరారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని ఆమనగల్లు మండల ఏరియా కమిటీ పిలువునిచ్చింది.. గత 10 ఏండ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. రైతంగ కార్మిక పేద ప్రజల సమస్యలు పరిష్కరించలేదని మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పేదల ఖాతాలలో రూ.15 లక్షలు జమ చేస్తామని ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి వాటిని విస్మరించిందన్నారు. బిజెపి ప్రభుత్వంలో ధరలు విపరీతంగా పెరిగిపోయాయని 2006లో వామపక్షాల కృాషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్లో కోతలు విధిస్తూ ఉపాధి పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం బిజెపి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే విధంగా బిజెపి ప్రభుత్వం అనుకూల వైఖరి తీసుకుంది.. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక వాదా పదన్ని రాజ్యాంగము నుండి తొలగిస్తామంటూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఎజెండను ముందుకు తెస్తుందని పేర్కొన్నారు. నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి పెరిగిపోయిందని ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లౌకిక విలువలను ప్రజలే కాపాడుకోవాలని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి అందుకే బిజెపిని ఓడించి కేంద్రంలో లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పచుకోవాలనీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ నాయకులు దుబ్బ చెన్నయ్య, సిపిఎం అమనగల్లు మండల కార్యదర్శి పిప్పళ్ళ శివశంకర్, సిపిఎం తలకొండపల్లి మండల నాయకులు జల్లెల పెంటయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు టి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

**జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి**



శంకరపల్లి మేజర్ న్యూస్(మే 9) కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపితోనే దేశాభివృాఎద్ధి సాధ్యమని రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి అన్నారు. శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బిజెపి కార్యాలయంలో గురువారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు బసగల రాములు గౌడ్ సమక్షంలో ఇరుకుంట తండాకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాలలో ఎక్కడ చూసినా ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృాఎద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృాఎద్ధికి ఎన్నో కోట్ల రూపాయల విలువైన అభివృాఎద్ధి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించిందని గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం కూలీలకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న సిసి రోడ్లు అంతర్గత రోడ్లు వైకుంఠధామాలు, మరుగుదొడ్లు, నర్సరీలు, నిరుపేదలకు రెండు పూటలా భోజనం కు ఉచితంగా రేషన్ పంపిణీ తదితర పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో దేశంలో పెద్ద ఎత్తున ఎంపీ స్థానాలు గెలుపొంది నరేంద్ర మోడీ మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్ యాదవ్, మహాలింగావురం మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి సురేష్ రెడ్డి, నాయకులు ఏనుగు గోవర్ధన్ రెడ్డి, మా చన్న గారి బోజిరెడ్డి, బంటారం వీరేందర్, రజినీకాంత్ తదితరులున్నారు.

## మీ అమూల్యమైన ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించండి





బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 09): మూడు నాలుగు డివిజన్లోనీ పలు కాలనీలలో ఇంటింటి ప్రచారంలో మీ అమూల్యమైన ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నీ గెలిపించాలని మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకటరెడ్డి తోపాటు అధ్యక్షుడి రామిడి రామ్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ మూడో నాల్గు డివిజన్లోనీ కాలనీలలో ఇంటింటి ప్రచారం మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకటరెడ్డి, అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మారంగా ప్రచారం కొనసాగించారు. కాలనీ వాసులందరూ సంపూర్ణ మద్దతు బి ఆర్ఎస్ కు ఇచ్చారని పేర్కొన్నారు. కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలు మరుపురానివేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్గారి శ్రీపాల్ రెడ్డి, మల్గారి ఉపేందర్ రెడ్డి, రెండో డివిజన్ కాలనీ అధ్యక్షుడు గణేష్, అభిమానులు మహిళలు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటేసి రంజిత్ రెడ్డిని గెలిపించండి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 09): బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని సాయి బాలాజీ కాలనిలో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా గడపగడప ప్రచారంలో హస్తం గుర్తుకు ఓటెయ్యండి అని పారిజాత రెడ్డి అభ్యర్టించారు . మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి బాలాజీ కాలనీలో ముమ్మారంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోని వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గడపగడప ప్రచారంలో కాలనీ జనరల్ సెక్రటరీ ముకుందా రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, చప్పిడి సంతోష్ రెడ్డి, రామిడి కృష్ణ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి(బాబు), గట్టు బాలకృష్ణ, కాలనీ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, కొవ్వూరి రాకేష్, రాము, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

- మేడిపల్లి .మల్కిజ్ గూడ లలో ఇంటింట ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్
- మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం



యాచారం మేజర్ న్యూస్ (మే 09) భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీ ల సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఉచిత బస్సు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో మహిళలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే దేహమన్నారు. గురువారం అనంతరం మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ఆ ధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలువు కోసం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిక్కి వెంకటరెడ్డి .గీత జంగయ్య .ముంత గణేష్ సంగం మల్లేష్ .కందుకూరి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు. మల్కిజ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలువు కోసం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీర శేఖర్. కొత్తపెల్లి జంగారెడ్డి. వరికుప్పల అజయ్. వరికుప్పల యాదయ్య. బోడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : దయానంద్ యాదవ్

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం



**రావల్కోల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 9) :మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ కోరారు. గురువారం మేడ్చల్ మండలంలోని రావల్ కోల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్ యాదవ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలగాణ రాష్ట్రాన్ని రాబందుల పాలు చేయకుండా, రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని కేసీఆర్ కోసమైనా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపించుకుంటే కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాడుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల వైస్ ఎంపీపీ వెంకటేశ్, సీనియర్ నాయకులు రాజమల్లారెడ్డి, రావల్ కోల్ గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ ముదిరాజ్, మేడ్చల్ మండల మండల జనరల్ సెక్రటరీ సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తిరెడ్డి, నాయకులు సద్ది నిశిత రెడ్డి, మామిండ్ల వెంకటేష్, యాదయ్య యాదవ్, సొసైటీ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు :చీర్ల దయానంద యాదవ్

- అప్పులు ఉన్నాయని తెలిసినా అమలు కాని హామీలు
- రైతుల పంటలను పట్టించుకోకుండా రాజకీయాలపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, సీఎం రిలీఫ్ ఫండ్, గ్యాస్ సబ్సిడీ లాంటి పథకాలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తుంగలో తక్కిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్



**మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో దయానంద్ యాదవ్**



**మేడ్చల్ మండల అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 9) :ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు ఉన్నాయని తెలిసి కూడా అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు భ్రమ కల్పించి అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుల పంటలు నష్టపో తుంటే కాంగ్రెస్ పార్టీ దృష్టి మాత్రం రాజకీయాలపై మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన హామీ, రూ. 25 వేల పంట నష్ట పరిహారం, రైతు కూలీలకు రూ. 12 వేల భృతి, రైతులకు క్వింటాల్ ధాన్యంపై రూ. 500 బోనస్‌పై స్పందించడం లేదని విమర్శించారు. మహాలక్ష్మి గ్యారెంటీలో భాగంగా ప్రతి మహిళకూ నెలకు రూ. 2,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలుగా ప్రతి మహిళకూ రూ. 12,500 బాకీ పడిందని దయానంద్ యాదవ్ అన్నారు. వాటిని అందించాకే కాంగ్రెస్ పాలకులు, నేతలు ప్రజల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో నెలకు పెన్షన్ రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు స్కూటీ, పెళ్లి చేసుకునే అమ్మాయికి కళ్యాణ లక్ష్మి కింద రూ.లక్ష 116లతో పాటు తులం బంగారం, ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎలాంటి నిధులు విడుదల కాలేదన్నారు. 500 రూపాయలకే గ్యాస్ ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, తమ కార్యకర్తలకు మాత్రమే కింద ఉచిత కరెంట్ బిల్లు వస్తుందని మూడు ఎకరాలలోపు రైతులకు మాత్రమే రైతుబంధు పడిందని మిగతావారు ఎవరికీ పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైన ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఓట్లడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన మేడ్చల్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గ్యారంటీ అంటే%౫% ప్రజలను మభ్యపెట్టే, మోసం చేసే గ్యారంటీ అని రైతులకు వెన్నుపోటు పొడిచే, దగా చేసే గ్యారంటీ అని సోనియమ్మ పాలన రాగానే డిసెంబరు 9న తక్షణమే రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ ఇచ్చిన హామీ నిలబెట్టుకో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరు కూడా బ్యాంకులకు అప్పులు కట్టొద్దని, కొత్తగా రుణాలు తీసుకోండని రేవంత్ రెడ్డి అన్న మాటలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే రైతులను మోసం చేశారన్నారు. అబద్ధపు హామీలతో తెలంగాణ రైతులను మోసం చేయడమే వారి ఉద్దేశమని పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# పసలేని పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

- ఎన్నికలంటే ప్రజాస్వామ్యపు అతిపెద్ద పండుగ
- అడప దడపగా ప్రచార వాహనాలు
- గ్రామాల్లో ఎక్కడ కనిపించని సందడి
- ఎక్కడ ఖర్చుల భారం మీద పడుతుందోనని ఆందోళన



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 9) :పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉంది. మే 13న జరగనున్న ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ప్రచారాన్ని ఈ నెల 11 వరకు మాత్రమే చేయాల్సి ఉంది. ఎన్నికలంటే ప్రజాస్వామ్యపు అతిపెద్ద పండుగ ఎన్నికల కోడ్ ప్రకటించినప్పటి నుండి నిత్యం నాయకుల మాటల యుద్ధం, ర్యాలీలు, సమావేశాల జోరు కొనసాగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిన జోష్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కడ కనిపించడం లేదని అడప దడపగా ప్రచార వాహనాలు కనిపిస్తున్నాయి తప్ప ఎక్కడ ర్యాలీల జాడలేదు. పట్టణాల్లో హుషారు కనిపిస్తున్నప్పటికీ గ్రామాల్లో ఎక్కడ సందడి కనిపించడం లేదు. పల్లెలలో నాయకులు ప్రచారం చేయడానికి ముందుకు రావడం లేదు. గ్రామాలలోనే కాదు స్థానిక నేతల్లో కూడా పెద్దగా ఎన్నికల ఉత్సాహం కనిపించడం లేదు. ప్రధానంగా పోటీ పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులలో కూడా ఉత్సాహం కనిపించడం లేదు. అభ్యర్థులకు వెన్నుదండుగా ఉండే అనుచరులతో పాటు ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు కూడా గ్రామాల్లో సందడి చేయడం లేదు. బయటకు వెళితే ఎక్కడ ఖర్చుల భారం మీద పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ వెళ్లిన మైకుల హోరు ర్యాలీలు నిర్వహించడం లేదు సాదాసీదాగా వెళ్లి గ్రామస్తులతో సమావేశం మాత్రమే అవుతున్నారు. మొత్తం మీద ప్రచారంలో ఉత్సాహం కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు.




# ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో సోమసాని రమేష్ పెరిక తిరిగి చేరిక



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 09): మేడ్చల్ జిల్లా బిజెపి మాజీ కార్యవర్గ సభ్యుడు సోమసాని రమేష్ పెరిక తిరిగి బిజెపిలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘట్కేసర్ పట్టణానికి గురువారం సాయంత్రం విచ్చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో సోమసాని రమేష్ కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రం రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు వి. హనుమాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

- కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణ కాపీ అందజేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్లరు



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 9) :మేడ్చల్ పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపికానర్సింహ్మా రెడ్డిపైన 16మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాస తీర్మాన కాపీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పురపాల సంఘం వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ పురపాలక సంఘం కౌన్సిలర్లు వీరమల్ల మానస శ్రావణ్ కుమార్ గుప్తా, రొయ్యపల్లి సరితామల్లేష్ గౌడ్, జాకట దేవ, పెంజర్ల స్వామి యాదవ్, రామన్నగారి మణికంఠ గౌడ్, సముద్రం సాయి కుమార్, నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు), బత్తుల శివ కుమార్ యాదవ్, పానుగంటి సుహాసిని, బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, జంగా హరికృష్ణ యాదవ్, పాలకుర్తి భవాని రాఘవేందర్ గౌడ్, నారెడ్డి కృష్ణవేణి రవీందర్ రెడ్డి, సాటే మాధవినరేందర్ వంజరి, కౌడే మహేష్ కురుమలు పాల్గొన్నారు.



# కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కౌన్సిలర్ జాకెట దేవ
- కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ నాయకుల చేరికలు



**మూడవ వార్డు కౌన్సిలర్ జాకెట దేవ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 9) :కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని మేడ్చల్ పురపాలక సంఘం మూడవ వార్డు కౌన్సిలర్ జాకట దేవ అన్నారు. ఈ సందర్భంగా మూడవ వార్డు కౌన్సిలర్ జాకట దేవ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర జంగయ్య యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడవ వార్డుకు చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి తోటకూర జంగయ్య యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మేడ్చల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ పురపాలక సంఘం కౌన్సిలర్లు వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్, నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు), జంగా హరికృష్ణ యాదవ్, బత్తుల మధుకర్ యాదవ్, సాటే నరేందర్ వంజరి, పానుగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

- గ్రామ గ్రామాన జోరుగా ప్రచారం
- యువ నాయకులు పతంగి పాండు,టి.రాజు



ఒగ్లాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు.

కోటపల్లి,మేజర్‌న్యూస్( మే 09):చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని యువ నాయకులు పతంగి పాండు,టి.రాజులు అన్నారు.గురువారం కోటపల్లి మండలంలోని కొత్తపల్లి, ఓగులాపూర్ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పార్టీలు కాంగ్రెస్,బీఆర్ఎస్ అని అన్నారు. ఎన్నికల హయాంలో చేతకాని హామీల పేరు చెప్పి ప్రజలను నట్టేట ముంచిందన్నారు.

అసెంబ్లీ ఎన్నికల హామీల మోసమే కాకుండా మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మరో మోసం చేసేందుకు ప్రజలను అభ్యపెడుతున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసినందుకే నేడు గోతిలో పాతి పెట్టారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఏదో ఆదుకుంటుందని నమ్మి ఓటు వేస్తే ఇప్పటివరకు ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మోసం చేసి ఓట్లు వేయించుకున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని ప్రజల అనుకుంటున్నారని గుర్తు చేశారు. మే 13 వ తారీకు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీటీసీ అంబికా రాజు, యువ నాయకులు తుమ్మలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం

- టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్, ప్రధాన కార్యదర్శి ధార సింగ్
- వామాపక్షాల మద్దతు కాంగ్రెస్‌కే
- వామా పక్షా నాయకుల స్పష్టం



విలేకరులతో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే09):

పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో ఇండియా కుటమి అధికారం చేపట్టడం ఖాయమని టిపిసిసి అధికార ప్రతినిధి గౌరి సతీష్ ,టిపిసిసి ప్రధాన కార్యద ర్శి ధారా సింగ్ దీమా వ్యక్తం చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ నాయకులతో కలిసి వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిజెపి పార్టీ కుల మతాల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధికోసం ప్రయత్నిస్తుందని ఆరోపించారు.50 రోజుల్లో కేంద్రంలో బిజెపి అధికారం చేపడితే దేశం మొత్తం మళ్లకాల్లోలం కావడం ఖాయమని అన్నారు.గత ఎన్నికలకు ముందు ఏనాడు అభివృద్ధిని పట్టించుకొని బిజెపి ప్రస్తుతం అభివృద్ధి నినాదనంతో ముందుకు సాగుతుందని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో చేవెళ్ల ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి రాబోయే రోజుల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సిపిఐ కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్, సిపిఐ ఎంఎల్ కార్యదర్శి గీతా మహేందర్, పిడిఎస్‌యు నాయకురాలు ప్రభావతి,కాంగ్రెస్ నాయకులు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల బ్రతుకుల్లో వెలుగులు నింపేది బీజేపీయే

- మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్
- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ
- వికారాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎంఎస్ఎఫ్



ప్రచారం నిర్వహిస్తున్న ఆనంద్ మాదిగ.

వికారాబాద్ , మేజర్‌న్యూస్(మే09) :మాదిగల బ్రతుకుల్లో వెలుగులు నింపేది బీజేపీ పార్టీయేనని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ అన్నారు.గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మైలార్‌దేవరంపల్లి,అత్తెల్లి,కొంపల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు కమలానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మే 13న జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పైన ఓటేసి బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించే బాధ్యత బరాబర్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తీసుకున్నారని తెలిపారు.బీజేపీ పార్టీ మాదిగల బ్రతుకుల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు.మాదిగలను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో మాదిగలు ఓటు వేయొద్దని తెలిపారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానేం నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### మహేశ్వరంలో జోరుగా
## బిజెపి ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, మేజర్ న్యూస్.

చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌లోని మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కు గూడలో నిర్వహించిన రోడ్ షోలో ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డబ్బు, మద్యాన్ని వెదజల్లి ఓటర్లను తన వైపు తిప్పుకోవాలని కుట్ర చేస్తున్నారన్నారు. తనపై గెలిచే సత్తా రంజిత్ రెడ్డికి లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరుతో పదిమంది డమ్మీ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ తనదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణలో 12 స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించ బోతుదన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశంలో 400 స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థులు లేరని, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మైనార్టీల కోసం వాయనాడ్ పారిపోయారని ఆయన విమర్శించారు.ఈ ప్రచారంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి నాయకులు మధుసూదన్, యాదగిరి రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్...పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆ పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డితో కలిసి గురువారం శ్రీరాంనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ప్రస్థుత పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి కూడా మన డివిజన్‌లోని బస్తీలను అభివృద్ధి చేసిన సందర్భాలు ఉన్నాయని ప్రశ్నిస్తు రాబోవు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యం మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బీజేపీని నమ్ముకుంటే
# బీసీలకు బూడిదే...

- బీజేపీ మేనిఫెస్టోలో బీసీల ప్రస్తావనే లేదు
- బడుగులకు కాంగ్రెస్
- పార్టీయే అభయాస్తం
- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 09):

బీజేపీని నమ్ముకుంటే బీసీలకు బూడిదే మిగులుతుందని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ జాతీయ మేనిఫెస్టోలో కనీసం బీసీల ప్రస్తావనే లేదని ఆయన గుర్తు చేశారు. బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీయే అభయాస్తమని చెప్పారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితర నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... బీసీలకు అవకాశం, అధికారం, ఆత్మగౌరవం... కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల పాలిట బీజేపీది భస్మాసుర హస్తమైతే... కాంగ్రెస్ ది అభయ హస్తం అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్‌ను కాంగ్రెస్ పార్టీ నేరవేరుస్తుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మరు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను తెలంగాణ ప్రాంత ప్రజలు నమ్మరని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో చిప్ప పెట్టి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అసాధ్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ నేతృాఎత్వంలోని ఇండియా కూటమికి ప్రధాని అభ్యర్థి లేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రమంత్రి, బిజెపి అభ్యర్థి స్మృాఎతి ఇరానీ కి భయపడి వాయనాడుకు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలో భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆ ప్రచారాన్ని నమ్మొద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ఓబీసీ రిజర్వేషన్లను నాలుగు శాతం తగ్గించి ముస్లింలకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బిజెపి సీనియర్ నాయకులు నరసింహ, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో క్రిస్టియన్ల సంపూర్ణ మద్దతు ఉంటుందని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ నేతలు ప్రకటించారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా క్రిస్టియన్ల పై దాడులు పెరిగాయని ఆవేదన చెందారు. ఝార్ఖండ్, చత్తీస్గడ్ లో చర్చిలపై దాడులు, మణిపూర్లో క్రిస్టియన్ మహిళలను నగ్నంగా ఊరేగించడం వంటి దుశ్చర్యలు అనేకం జరిగాయని అన్నారు. అయినా ఈ ఘటనలపై బీజేపీ ప్రభుత్వం మాట్లాడకపోవడం తమకు బాధను కలిగిస్తుందని వాపోయారు. కనుక తమకు అండగా నిలిచే సెక్యులర్ పార్టీలకు, ప్రభుత్వాలకు మద్దతు ఉంటుందని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బీజేపీ రద్దు చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు. కనుక దేశంలో క్రిష్టియన్లు స్వేచ్ఛగా బ్రతకాలి అంటే కాంగ్రెస్ లాంటి ప్రభుత్వాలు అధికారంలో ఉండాలని వెల్లడించారు. రాహుల్ ని దేశ ప్రధానిని చేసేందుకు తామంతా అండగా నిలుస్తామని ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంటులో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. క్రిస్టియన్లు దానం నాగేందర్ గెలుపు కోసం విస్తృాఎత ప్రచారం నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

# కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యానికై కాంగ్రెస్‌ను గెలిపించాలి


- ప్రజల తిరుగుబాటుతో తెలంగాణలో అవినీతి పాలన అంతమొంది ప్రజాపాలన మొదలైంది - కలకొండ ఇంటింటి ప్రచారంలో తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 09): కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే పేదలకు మౌళిక వసతులు సమకూరి వారి జీవితాల్లో వెలుగులు నిండాయని మాడ్గుల మండలం కలకొండ తాజా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి అన్నారు.తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇండ్లులేని పేదలకు ఇస్తామన్న డబుల్‌బెడ్‌రూంల జాడ లేక, కొత్త రేషన్‌కార్డులు మొదలు వికల్పంతో బాదపడుతున్న వారికి సైతం పెన్షన్లు మంజూరుకాలేదని ఆయన విమర్శించారు. కలకొండ గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే సంక్షేమ పధకాలతో పాటు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న గ్యారెంటీలను వివరించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన పలువురు పేదల గుడిసెల వద్దకు చేరుకొని నియంత పాలనలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తల పట్ల ఎనలేని వివక్ష చూపారని, తెలంగాణ ఆవిర్భావ అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇండ్లు మంజూరు కాక పిల్లాపాపలతో పేదలు తీవ్ర ఇబ్బందుల మధ్య జీవనం సాగిస్తున్నట్లు, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన మొదలైందని,ఎన్నికల కోడ్ ముగియగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రజలంతా ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో పోలీసుల కవాతు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 9 )ఆమనగల్లు పట్టణంలో గురువారం సాయంత్రం ఆమనగల్ సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై బలరాం నాయక్ ల ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలను దృూఎష్టిలో పెట్టుకొని పోలీసులు కవాతు నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి గుండా.. వురవీధులలో భారీ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈనెల 13న జరగబోయే పోలింగ్ కు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకే ఆయా పోలింగ్ బూత్ లను పోలీస్ శాఖ ఆధ్వర్యంలోపరిశీలించడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ బూత్ లను గుర్తించి అక్కడి గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు అదేవిధంగా.ప్రజలతో మాట్లాడి ఓటు పైఅవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడం జరిగిందన్నారు.

## కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి నెట్టింది

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు
- కాంగ్రెస్‌కు తెలంగాణ ఉద్యమకారుల మద్దతు
- హస్తం పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి
- ఉద్యమకారులను కేసీఆర్ వంచించారని ఆరోపణ



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మే 09) : నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ఎంతోమంది అమరుల త్యాగాల వునాదులపై ఏర్పడిన రాష్ట్రంలో ఉద్యమకారులను గత కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ ఆరోపించారు. ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హామీలపై పూర్తి నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని వారు ప్రకటించారు.గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి, తుర్కయంజాల్ లో టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆశయాలు, ఆకాంక్షలు, ఆశలను కాంగ్రెస్ సర్కార్ నెరవేరుస్తుందని తాము నమ్ముతున్నామని అన్నారు. టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు వెల్లడించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓటేసి గెలిపించాలని ప్రజలకు పిలువునిచ్చారు. కేసీఆర్ కు ప్రజలు రెండు సార్లు అధికారాన్ని కట్టబెట్టినా తెలంగాణ ప్రజల, ఉద్యమకారుల ప్రయోజనాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. కేసీఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని, ఆయన హయాంలో ఏ ఒక్క నాయకుడికి, ఉద్యమకారుడికి సరైన గౌరవం దక్కలేదన్నారు.కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి నెట్టిందని అన్నారు. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు జరుగుతుందని భావిస్తున్నామన్నారు. అలాగే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారని నమ్ముతున్నామని అన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 250గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, ఉపాధ్యక్షురాలు తన్నీరు కళావూర్ణ, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు నక్క జంగయ్య గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఆమనగంటి రాధ, ప్రధాన కార్యదర్శి అండెకార్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ సోనా జయరాం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 9 ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృూఎద్ధి సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై ఆమనగల్లు మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ సోనా జయరాం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ సోనా జయరాంను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఎంపీ అభ్యర్థి మల్లు రవి లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, నాయకులు కొప్పు జంగయ్య, వులి కంటి మైసయ్య, వురుషోత్తం, చిన్న మైసయ్య, విజయ్ రాథోడ్, జలాల్, షర్ఫుద్దీన్, కాలే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి

# సంపూర్ణ మద్దతు తెలిపిన మాల సంఘాల జేఏసీ నాయకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో మాల మాదదిగల మధ్య చిచ్చుపెట్టి స్వార్థ రాజకీయాలు చేసే సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్ రెడ్డిని చిత్తుగా ఓడిస్తామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, వర్కింగ్ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న)లు శపథం చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ను మాల సంఘాల జేఏసీ నాయకులు గురువారం కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. అనంతరం సికింద్రాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చెరుకు రామచందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటులో కాంగ్రెస్ తరపున పోటీలో ఉన్న దానం నాగేందర్‌కు మాల సంఘాలన్ని మద్దతు తెలిపి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ వ్యాప్తంగా దళితులుపైన, క్రైస్తవుల పైన, ఆదివాసీలపైన జరిగిన అనేక దాడులను ఖండించారు. దేశంలోని ప్రజలందరికీ రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. అందుకే బాబా సాహెబ్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధంతో బీజేపీ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపుని చ్చారు. మోదీ హయాంలో ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించి అంబానీ, అదానిలకు కట్టబెట్టాలని చూస్తున్న విధానాన్ని ఆక్షేపించారు. ఉద్యోగాలు ఇవ్వలేదు, విద్యారంగాన్ని భ్రష్టుపట్టించింది, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చింది. విద్యార్థులు, యువకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని వివరించారు. తమకు 400 పైగా సీట్లను ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ పెద్దలు చెబుతున్నారు. రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా పురాతన కాలంలో ఏదైతే ఉందో సనాతన ధర్మం పేరిట పేద ప్రజలను ఊరి బయట ఉంచే సంస్కృతి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బీజేపీకి వ్యతిరేకంగా దళితుల మధ్య విభేదాలు సృష్టించి వారి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నటువంటి కిషన్ రెడ్డిని ఓడించడం కోసం కిషన్ రెడ్డి అంతం మాలల పంతం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు వెల్లడించారు. బేర బాలకిషన్ (బాలన్న) మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కిషన్ రెడ్డి మాలల బద్ధ శత్రువని తెలిపారు. మాల మాదిగలు కలిసి ఉంటే తమ పప్పులుడకవని మా మిత్రుడు కృష్ణ మాదిగను తమ వెంట తిప్పుకుంటూ నాటకాలాడుతూ కిషన్ రెడ్డి మాలల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. మాలల ఉనికే లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మనువాదం వైపు వెళుతున్న బీజేపీకి అంటకాగుతు దళితుల మధ్య చిచ్చు పెట్టవద్దని మంద కృష్ణకి హితవు పలికారు. నీ స్వలాభం కోసం చేస్తున్న పనులు తెలుసుకుంటున్న మాదిగలు కూడా నీకు దూరమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు తాళ్లపల్లి రవి, అనిల్ కుమార్, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సింగిల్‌విండో డైరెక్టర్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 09): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి లక్ష్మమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ వారం రోజుల కిందట మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి సుద్ధపల్లి గ్రామానికి చేరుకొని స్థానిక ఎంపిటిసి గ్యార వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం మృతురాలి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం లక్ష్మమ్మ మృతివార్త తెలుసుకొని తలకొండపల్లి జడ్‌పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన 3వేల రూపాయలను రాజవర్ధన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామస్వామి, నాయకులు పందుల శ్రీకాంత్, హరికృష్ణ, పరమేష్ , శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.